వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 22, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు




## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్‌ను కట్టుదిట్టంగా నిర్వహించాలి




16లో.. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

# ఏజన్సీలో జి.వర్తి బ్రాండ్ దందా

2 లో..





**ప్రభాతవార్త, ములుగు జిల్లా క్రైం :** ములుగు జిల్లా వెంకటాపురం పరిసర గ్రామాల గిరిజన రైతాంగాన్ని "జి వర్తి బ్రాండ్" నిలువునా ముంచిన విషయం తెలిసిందే. హైటెక్ మొక్కజొన్న కంపెనీ విత్తనాలను వినియోగించిన నిరుపేద నిరక్షరాస్య ఆదివాసీలు తీవ్రంగా నష్టపోయారు. దశాబ్దాల కాలంగా ఇక్కడే తిష్ఠవేసి.,తన పలుకుబడితో అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని నలుదిశలా విస్తరించుకుని రాజ్యమేలుతున్న ఓ బలవంతుడి దురాశకు బలైపోయారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే దాన్లోకి "కప్పటడుగులు" వేసి పబ్బం గడుపుకునే సార్ ఎంతకైనా తెగిస్తారనే పేరున్నది. ఈ క్రమంలోనే అతని ద్వారా సరఫరా చేయబడ్డ "హైటెక్-సింగెట్ అనే రెండు కంపెనీల" మొక్కజొన్న సీడ్ విఫలమైంది. ఎకరాకు 4టన్నులు దాటిపోతుందని నమ్మబలికి, ఆదివాసీలను నిలువునా ముంచారు.



- వెంకటాపురం కేంద్రంగా కల్తీ విత్తనాలు
- నిండా ముంచిన మొక్కజొన్న
- గిరిజన రైతు శ్రమతో కోట్లు గడించిన ఘనుడు
- ఐసిఎఆర్ నిబంధనలన్నీ బుట్టదాఖలు
- అక్కరకు రాని అగ్రిమెంట్లు
- ఓ మంత్రినీ బద్‌నాం చేస్తున్నారట
- పట్టించుకోని ప్రభుత్వ పాలనాంగాలు
- అలవాటుగా మారిన అక్రమాలు
- కేంద్ర మార్గదర్శకాలు ఏమాయ్యాయి



# రైతులపై పోలీసు కర్కశం..

- తాళ్లతో కట్టేసి బూటు కాళ్లతో తన్నుతూ రైతులపై దాడి చేసిన పోలీసులు...
- అటవీ భూములను సాగు చేస్తున్నారని దాడి..

**హన్మకొండ బ్యూరో ఫిబ్రవరి 21.(ప్రభాత వార్త):**
పోడు వ్యవసాయం చేస్తున్నారని రైతులపై పోలీసు ల దాడి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో రైతులు వారి తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేస్తున్న భూముల్లోకి గురువారం అటవీ అధికారులు జేసీబీలతో వెళ్లారు. ఇవి అటవీ శాఖ భూములని, ఇందులో సాగు చేయొద్దని బూతులు తిడుతూ రైతులను తాళ్లతో కట్టేసి, బూటు కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడి చేశారు.

2లో..



# కేను భూములపై పట్టింపులేని ఫారెస్ట్ అధికారులు

- కబ్జా కోరల్లో పాలంపేట కెన్ భూములు
- రూ. 13 లక్షలతో ట్రెంచ్ ఏర్పాటు
- అధికారుల నిర్లక్ష్యంతో నీటి పాలైన లక్షల రూపాయలు
- 41 ఎకరాల నుండి 21 ఎకరాలకు

**ములుగు, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామ సమీపంలోని కేన్ భూములు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. భూములను పరిరక్షించాల్సిన ఫారెస్ట్ అధికారులు పట్టించుకోకపోవడంతో కబ్జాకోరులు తమ ఇష్టారాజ్యంగా భూమిని ఆక్రమించి వ్యవసాయం చేసుకుంటున్నారు. ఒకప్పుడు 41 ఎకరాలు ఉండి వివిధ రకాల మొక్కలు వృక్షాలు జంతువులు పక్షులతో విరాజిల్లిన ఈ ప్రాంతం నేడు ఆక్రమణకు గురై కేవలం 21 ఎకరాలు మాత్రమే మిగిలి వెలవెలబోతుంది. కేను అటవీ ప్రాంతానికి నలుమూలల భూములు ఆక్రమణకు గురి కావడంతో కేవలం రోడ్డును ఆనుకొని ఉన్న ప్రాంతం మాత్రమే కనిపిస్తుంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగాక మంత్రి చందూలాల్ ఆధ్వర్యంలో కేనును పరిరక్షించేందుకు ఫారెస్ట్ అధికారులు చర్యలు చేపట్టారు. మంత్రి ఆదేశం మేరకు కేను భూములకు చుట్టు రూపాయలు 13 లక్షల కేటాయించి కందకం ఏర్పాటు చేశారు.

2లో..

# రైతులపై పోలీసు కర్కశం...

**మొదటిపేజీ తరువాయి**

తాత ముత్తాతల నుంచి 11 మంది రైతులం 25 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, ఈ విషయం అటవీ శాఖ అధికారులకు తెలిసి కూడా వచ్చి దాడి చేశారని రైతులు వాపోతున్నారు. జిల్లా ఆటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి 150 మంది పోలీసులతో వచ్చి తమను బూటు కాళ్లతో తన్నుతూ, పిడిగుద్దులు గుద్దారని.. పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మహిళా రైతులు తెలిపారు. కొండి శారద, పొదిళ్ల శ్రీను, పొదిల్లా రజిత అనే రైతులను తాళ్లతో కట్టేసి అధికారులు వారి వాహనాల్లో తీసుకువెళ్ళారువారి ఆచూకీ తెలిపి, గత నాలుగేండ్లుగా తమ దగ్గర డబ్బులు తీసుకుంటూనే, తమ కొడుకులపై కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నరు. అటవీ శాఖ అధికారులను సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

రైతులపై పోలీసు కర్కశం...

**తాళ్లతో కట్టేసి బూటు కాళ్లతో తన్నుతూ రైతులపై దాడి చేసిన పోలీసులు... అటవీ భూములను సాగు చేస్తున్నారని దాడి..**



హన్మకొండ బ్యూరో ఫిబ్రవరి 21.(ప్రభాత వార్త) పోడు వ్యవసాయం చేస్తున్నారని రైతులపై పోలీసు ల దాడి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి మండలం ఆజంనగర్ గ్రామంలో రైతులు వారి తాత ముత్తాతల కాలం నుంచి సాగు చేస్తున్న భూముల్లోకి గురువారం అటవీ అధికారులు జేసీబీలతో వెళ్లారు. ఇవి అటవీ శాఖ భూములని, ఇందులో సాగు చేయెద్దని బూతులు తిడుతూ రైతులను తాళ్లతో కట్టేసి, బూటు కాళ్లతో తన్నుతూ విచక్షణారహితంగా దాడి చేశారు తాత ముత్తాతల నుంచి 11 మంది రైతులం 25 ఎకరాల భూమిని సాగు చేసుకుంటున్నామని, ఈ విషయం అటవీ శాఖ అధికారులకు తెలిసి కూడా వచ్చి దాడి చేశారని రైతులు వాపోతున్నారు. జిల్లా ఆటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి 150 మంది పోలీసులతో వచ్చి తమను బూటు కాళ్లతో తన్నుతూ, పిడిగుద్దులు గుద్దారని.. పోలీసుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన మహిళా రైతులు తెలిపారు. కొండి శారద, పొదిళ్ల శ్రీను, పొదిల్లా రజిత అనే రైతులను తాళ్లతో కట్టేసి అధికారులు వారి వాహనాల్లో తీసుకువెళ్ళారువారి ఆచూకీ తెలిపి, గత నాలుగేండ్లుగా తమ దగ్గర డబ్బులు తీసుకుంటూనే, తమ కొడుకులపై కేసులు పెడతామంటూ బెదిరిస్తున్నరు. అటవీ శాఖ అధికారులను సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు.

# కేను భూములపై పట్టింపులేని ఫారెస్ట్ అధికారులు





**మొదటిపేజీ తరువాయి**

ఇక అప్పటి న్నుడి తమ పని అయిపోయిందన్నట్టుగా ఫారెస్ట్ అధికారులు వ్యవహరిస్తుండడంతో కబ్జాకోరులు తమ ఇష్టానుసారంగా కందకాల్ని క్రమక్రమంగా పూడ్చి వేసుకుంటూ భూమిని ఆక్రమించుకొని వరి సాగు చేసుకుంటున్నారు. ఈతంగానికి మొత్తం గ్రామానికి చెందిన అనధికార ఫారెస్ట్ వాచరు ముందుండి ఇటు ఆక్రమణదారులకు అటు ఫారెస్ట్ అధికారులకు మధ్యవర్తిత్వం నడిపి భూములు సాగు చేసు కునేందుకు మార్గం సుగమం చేసినట్లు తెలుస్తుంది. జీవ వైవిధ్య పరిరక్షణ పేరుతో రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన బోర్డులను సైతం కబ్జాకోర్లు తొలగించి అవి కనిపించకుండా చేయడం పలు విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా ఫారెస్ట్ ఉన్నత అధికారులు స్పందించి కబ్జాకు గురైన భూమిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

**కబ్జాకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం**

**పాలంపేట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మధుబాబు**

పాలంపేట కేను భూములు కబ్జాకు గురైనట్లు మా దృష్టికి రాలేదని వాళ్ళింపేట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మధుబాబు తెలిపారు. అలాంటిది ఏమైనా జరిగినట్లు తేలితే కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన ప్రభాతవార్తకు వివరించారు.

# ఏజన్సీలో "జి.వర్తి బ్రాండ్" దందా

**మొదటిపేజీ తరువాయి**

ఒక్కో కండెకు గరిష్ఠంగా 20 గింజలు కూడా రాలేదని, ఒక ఎకరపు సాగుకు తమకు రూ.50వేల దాకా ఖర్చయిందని, అందువల్ల 1.50లక్షల పరిహారం ఇవ్వాలంటూ.,గిరిజన సంఘ నాయకులు కోర్స నర్సింహమూర్తి నేతృత్వంలో ఆ ములుగు జిల్లాలో ఉద్యమం ఉధృతరూపం దాల్చుతున్నది. అయినా అటు "జి.వర్తి బ్రాండ్" నుంచి గానీ, కంపెనీ వైపునుంచి గానీ ఉలుకూ పలుకూ లేకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నది. ఇదే సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ఏజన్సీ మండలాల్లో సయితం వీరి మోసాలు బయటపడుతున్నాయి. ఇక్కడా అదే పరిస్థితి. విత్తన వైఫల్యంతో రైతులు అల్లాడిపోతున్నారు. పెద్దఎత్తున సాగుచేసిన ఆ బాధితులు దిక్కుతోచక రోదిస్తున్నారు. సమాధానం చెప్పే దిక్కులేదు. పట్టించుకున్న నాథుడు లేడు.

**అగ్రిమెంట్లతో వడ్డీలమీద వడ్డీలు**

అక్రమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుని నియంత పాలన సాగిస్తున్న ఆ "బ్రాండ్" పెద్దలు.,రైతులతో ముందుగానే అగ్రిమెంట్లు కుదుర్చుకుంటారు. చూడ్డానికి ఈ బాండ్లు కంపెనీ తరఫున ఉన్నట్లున్నా.,ఇందులో "జి బ్రాండ్" ప్రయోజనాలే అధికంగా ఉంటాయి. కంపెనీ తరఫున ఏజంట్‌గా వ్యవహరిస్తూ, పెట్టుబడులన్నీ సారే చూసుకుంటారు. వడ్డీలకు వడ్డీలు నడ్డి విరిచి మరీ వసూలు చేస్తారు. ఎవరైనా ప్రశ్నించే సాహసం చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఓ సీనియర్ మంత్రి పేరు వాడుకుంటాడు. ఆ మంత్రికి తాను సన్నిహితుడనని, తనెంత చెబితే అంతేనని, అందువల్ల అన్నీ మూసుకుని చెప్పినట్లు వినాల్సిందేనంటూ బెదిరిస్తున్నాడనే ఆరోపణలున్నాయి. ఈ అక్రమ వ్యాపారంతో అవినీతి ఆస్తుల్ని ఇబ్బడిముబ్బడిగా పెంచుకున్న ఆ "జెబ్రాండ్" ఆగడాలకు అంతూపొంతూ లేకుండా పోతున్నది. ఎరువుల దగ్గర్నుంచి అన్నీ ఈయనే సమరూరుస్తారు. ఇందులోనూ వడ్డీలు గుంజి దోచుకుతింటున్నాడనే ప్రచారం ఉన్నది.

**అమలు కాని ఐసిఎఆర్ నిబంధనలు**

నిజానికి దేశంలోని ఆదివాసీ ప్రాంతాల్లో వారి వ్యవసాయ అవసరాలకోసం ఇండియన్ క్రాప్ అండ్ అగ్రికల్చర్ రీసెర్చ్ (ఐసిఎఆర్) వారు సమగ్ర విధానాన్ని రూపొందించారు. 90శాతానికి పైగా మారుమూల గ్రామాల్లో నివసించే గిరిజన రైతులు-వారి వ్యవసాయ విధానాలకు శాస్త్రీయ సాయాన్ని అందించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. ఇందులో "ట్రైబల్ సబ్ ప్లాన్" పేరుతో అనేక సూచనలు రూపొందించారు. 2011-2012 నుంచి 2013-2014 ఆర్థిక సంవత్సరాల కాలపరిమిలో ఈ డ్రాఫ్ట్‌కి ఒక రూపం కల్పించారు. ఇక్కడ వీళ్ళు ఏం చెబుతారంటే.,ఏజన్సీలో నివసించే ఆదివాసీలు సహజంగా నిరక్షరాస్యులే కనుక, వారికి బాహ్యప్రపంచం తెలియదు కనుక, వారి వ్యవసాయ విధానాలను ప్రభుత్వాలు, ప్రభుత్వ ఏజన్సీలు వెన్నుదన్నుగా ఉండాలని పొందుపరిచారు. ముఖ్యంగా ఏదేని "విత్తన సరఫరా" విషయంలో నాణ్యత దక్కేలా బాధ్యత తీసుకోవాలని, ఇందుకు కట్టుదిట్టమైన చర్యలు ఉండాలని అందులో సూచించారు. అంతేకాదు అమాయక గిరిజనుల వ్యవసాయానికి సంబంధించి పెట్టుబడులు, దళారీల బెడదనుంచి రక్షించడం, ఇవన్నీకూడా జాగ్రత్తగా మానిటరింగ్ చేయాలని కరాకండిగా ఆ డ్రాఫ్ట్‌లో షరతులు విధించారు. దీన్తోపాటుగా క్వాలిటీఆఫ్‌సీడ్(సీడ్‌బిల్లు-2004), రీప్లేస్‌దిసీడ్ ఏక్ట్-1968 వంటి చట్టాలుకూడా గిరిజన వ్యవసాయం తద్వారా వారి ఆర్థిక స్వావలంబన సాధనపై ప్రభుత్వాలు చాలా నిబద్ధతగా ఉన్నాయి. కానీ "జి.వర్తి బ్రాండ్" కోరల్లో చిక్కుకున్న ఏజన్సీ వ్యవసాయం మాత్రం భ్రష్టుపట్టిపోతున్నది. ఇలాంటి దగాకోర్ దళారీలపై ప్రభుత్వం ఓ కన్నేసి, అరాచకాలను అడ్డుకోవాలని గిరిజన సమాజమంతా కోరుతున్నది.

# యువ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలో క్రీడాకారులను ప్రోత్సాహిస్తు వెల్ధి సీనియర్ క్రీడాకారుడు కావటి నాగేష్ కబడ్డీ దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి నాగేష్ మాట్లాడుతూ యువకులను ప్రోత్సహిస్తే ఊరికి మంచి పేరు తెచ్చినవారవుతారని క్రీడల్లో పాల్గొనే వారు మానసికంగా ఆరోగ్యపరంగా దృఢంగా ఉత్సహంగా ఉంటారని, భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండి ఇతర క్రీడాకారులకు ఆదర్శవంతంగా నిలిచే అవకాశం ఉంటుంది కాబట్టి నేను మాజీ క్రీడాకారునిగా నా వంతు సహకారంగా ప్రతిరోజు మైదానానికి వచ్చే యువకులకు కబడ్డీ దుస్తులను అందించడం చాలా సంతోషంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఈ విధంగా గ్రామంలోని స్థిరపడిన యువత యువకులకు ప్రోత్సాహం అందిస్తే ఆ ప్రోత్సాహంతో ఎంతోమంది



యువ క్రీడాకారులను తయారు చేయడానికి మంచి అవకాశం ఉంటుందని మాజీ క్రీడాకారుడు చెరుకు.రవి సూచించారు. క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన నాగేష్ కీ ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు మోదుగు.శ్రీనివాస్, యెడ్ల.శ్రీనివాష్, సింగపురం.అఖిల్,గుర్రాల అయ్యప్ప,జీడికంటి.సాయి,హరీష్ పాల్గొన్నారు.

# యాంసగి పంటకు సాగునీటిని అందించాలి

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

రైతులకు గోదావరి నీటిని విడుదల చేసి యాసంగి పంటకు సాగు నీటిని అందించి ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న, రైతుసంఘం జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో రైతుసంఘం రెండవ మహాసభ ముప్పిడి ఎల్లయ్య అధ్యక్షతన నిర్వహించగా రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి చొప్పరి సోమన్న ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మేకల గట్టు, ఖిలాషా పురం పటేల్ చెరువులో నీరులేక, బోర్లలోసైతం నీరులేక రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని వారు తెలిపారు. వెంటనే గోదావరి జలాలు విడుదల చేసి ఖిలాషాపురం పటేల్ చెరువు, మేకల గట్టు చెరువు, ఎర్రగడ్డ తండా, పొట్టి గుబ్బడి తండా, ఆంధ్ర తండా, మంగళ్‌బండ తండలోని చెరువులకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. అనంతరం రైతు సంఘం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.రైతు సంఘం మండల గౌరవఅధ్యక్షుడిగా ఇటుకాల హనుమాజీ, రైతుసంఘం మండలఅధ్యక్షుడిగా ముప్పిడి ఎల్లయ్య, మండల కార్యదర్శిగా సాధన అశోక్‌ను ఎన్నుకోగా మొత్తం 13మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశంలో రైతుసంఘం జిల్లా నాయకుడు కావటి యాదగిరి, నాయకులు కంబాల వెంకన్న, రామగుండం దశరథ,సాదం అశోక్, ముప్పిడి ఎల్లయ్య, సురుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటపల్లి పిఎసిఎస్ చైర్మన్‌ను సన్మానించిన అంబేద్కర్ సంఘం

పర్వతగిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవికాలం ఆరు నెలలు పొడగించినందున ఇట్టి సందర్భాన్ని పురస్కరించుకొని చౌటపల్లి సొసైటి చైర్మన్ గొర్రె దేవేందర్‌ను డైరెక్టర్ గోపాల్‌రావును చైర్మన్ కార్యాలయంలో శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, నాయకులు జెరిపోతుల కుమారస్వామిలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదం

పర్వతగిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని జమాల్‌పురం గ్రామంలో జరిగిన నాయక రవి-రంజిత్‌ల ఏకైక పుత్రిక ప్రవళిక-రాముల వివాహ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జన్ను కనకయ్య యాదవ్ పాల్గొని వధువరులను ఆశీర్వదించారు. వీరి వెంట మేరుగు నవీన్‌గౌడ్, గోదారి నరేష్, గోదారి నర్సయ్య, గోపరాజు సారయ్య, జిల్లా వెంకన్న, వై.రామ్‌చరణ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన సిఐ

పర్వతగిరి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త



మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం సిఐ బి.రాజగోపాల్, పర్వతగిరి ఎస్ఐ బి.ప్రవీణ్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రశాంత్‌కుమార్‌తో కలిసి సంయుక్తంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కాలం చెల్లిన మందుల గురించి ఎటువంటి అనుమతులు లేకుండా అమ్ముతున్న ఫెస్టిసైడ్స్, బయోకెమికల్స్‌ను తనిఖీ చేశారు. అలాగే ఫర్టిలైజర్ షాపులకు సంబంధించిన అనుమతి పత్రాలను చెక్ చేశారు. మండలంలోని ఫర్టిలైజర్ వ్యాపారులు ఇల్లీగల్ అనుమతులు లేని మందులను, విత్తనాలను రైతులకు విక్రయించిన ఎడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన 14టైర్స్ టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :

మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజాభవన్ నందు శుక్రవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మణుగూరు జైసింగరేణి 14టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు దెగ్గెంపూడి ఈశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులు కలిశారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన కమిటీసభ్యులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయంను కలిసినట్లు తెలిపారు. అసోసియేషన్ సెక్రెటరీ నాగభూషణం, ట్రెజరర్ శాంతికుమార్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# భూనిర్వాసితులకు న్యాయం చేయాలి

**- ఆదివాసీ సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు చందా లింగయ్యదొర**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) భూనిర్వాసితులైన ఆదివాసీలకు న్యాయం చేయాలని కోరుతూ ఆదివాసీ సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు చందా లింగయ్యదొర శుక్రవారం హైదరాబాద్ ప్రజాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. 2014లో బీటీపీఎస్ నిర్మాణం వలన ఆదివాసీలు భూములు కోల్పోయారని వారికి అప్పటి నుంచి ఇప్పటివరకు న్యాయం జరగలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రత్యేకశ్రద్ధ తీసుకొని భూనిర్వాసితులైన ఆదివాసీలకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయసంఘం నాయకులు గొగ్గల ఆర్కేదొర, కొమరం శ్రీను, పొలిశెట్టి హరీష్, కొమరం శేఖర్, బిల్లం సాంబశివరావు, జట్ల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# శివలింగ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :



మణుగూరు మండలం కట్టుమల్లారం పంచాయతీ పరిధిలోని గన్నెబోయినగుంపు గ్రామంలో శ్రీశివశక్తి మహాపీఠం ఛారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో శివలింగ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేకపూజలు నిర్వహించి ట్రస్ట్ అధ్యక్షులు కాశీవిశ్వనాద్ గురూజీ నేతృత్వంలో ఉపాధ్యక్షులు మూల చిన్నఆదిరెడ్డి, సెక్రెటరీ కటుకోజుల శ్రీనివాసాచారిల ఆధ్వర్యంలో విగ్రహప్రతిష్టా మహోత్సవాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని పలుజిల్లాలకు చెందిన వేదపండితులు మంత్రోచ్ఛరణలతో, మేళతాళాలతో మంగళవాయిద్యాల నడుమ 12అడుగుల ఎత్తైన శివుని విగ్రహప్రతిష్టాపన వైభవోపేతంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, మణుగూరు పట్టణ ప్రముఖులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# పది విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**- సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :

పది విద్యార్థులు పట్టుదలతో చదువుకోవాలని సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు అన్నారు. వారు గురువారం రాత్రి మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలును సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు విద్యార్థులతో మాట్లాడుతూ.. పదవతరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఉత్సాహంగా చదువుకోవడానికి ఉపాధ్యాయులు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. విద్యను మార్కుల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలన్నారు. తొలుత రాబోయే పరీక్షల్లో ఏవిధంగా జవాబులు రాయాలో, ఎలా గుర్తుపెట్టుకోవాలో కొన్ని టిప్స్ వివరించి తగిన సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం ఆర్.కళ్యాణి, ఉపాధ్యాయులు కృష్ణబాబు, లలిత పాల్గొన్నారు.

# ఆకతాయిల ఆగడాలు అరికట్టాలి

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కాలనీల్లో ఆకతాయిల ఆగడాలు అరికట్టాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కాలంలో పీవీకాలనీ, బాంబేకాలనీ, మల్లారం, కూనవరం కాలనీల్లో ఆకతాయిల ఆగడాలు ఎక్కువయ్యాయని, అర్థరాత్రి సమయాల్లో ముఖాలకు ముసుగులు ధరించి కాలనీల వాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, దొంగల ముఠాలు కూడా సంచరిస్తున్నాయని, పోలీస్ పెట్రోలింగ్, సింగరేణి సెక్యూరిటీతో గస్తీ నిర్వహించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, మస్తాన్, నగేష్, ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యువత రెడ్‌బుక్ డే స్ఫూర్తిని పొందాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్**

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :



యువత నేటి ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని రెడ్‌బుక్‌డేతో స్ఫూర్తిని పొందాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక శ్రామిక భవన్‌లో రెడ్‌బుక్‌డే సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్ల్‌మార్క్స్, ఏంగిల్స్ సంయుక్తంగా రచించిన కమ్యూనిస్టు మ్యానిఫెస్టో 1848 ఫిబ్రవరి 21న ముద్రించిన సందర్భంగా ప్రతిసంవత్సరం రెడ్‌బుక్‌డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మతాలపేరుతో చిచ్చుపెడుతున్న బీజేపీని తుదముట్టించేది కమ్యూనిజం ఒక్కటేనన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, సీనియర్ సీపీఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు, మండల కార్యదర్శులు సత్రపల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు, దుబ్బా గోవర్ధన్, కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నర్సింహారావు, బొల్లం రాజు, కుంజా రాజా, గౌరీ, రాజేశ్వరి, కళావతి పాల్గొన్నారు.

# మణుగూరు 14టైర్స్ టిప్పర్ ఓనర్స్ అధ్యక్షునికి సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 21 :

మణుగూరు రెడ్డి సంక్షేమసమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఇటీవల నూతనంగా ఎన్నికైన జైసింగరేణి 14టైర్స్ టిప్పర్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దెగ్గెంపూడి ఈశ్వర్‌రెడ్డిని, కమిటీసభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుల పీర్నాకి నవీన్, మండల పార్టీ నాయకులు పోలమూరి రాజు, జీవరత్నం, సుబ్బారెడ్డి, తూపుడి శ్రీను, రెడ్డిసమాఖ్య కార్యదర్శి ఆలేటి అశోక్‌రెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, ఎస్. గణేష్‌రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, పీవీరెడ్డి, శంకర్‌రెడ్డి, శ్యామల అశోక్‌రెడ్డి, మౌనిక వెంకటరెడ్డి, గ్యాస్ కొండారెడ్డి, ఆదిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, బంకు శ్రీనివాసరెడ్డి, రామిరెడ్డి, రాఘవరెడ్డి, బద్దం శ్రీనివాస రెడ్డి, సురేంద ర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, AMGOTH RAVINDRA NAIK, S/o AMGOTH BABU, residing at H.No: 1-121, Kotha Thanda Village, Andanala Padu, Mannegudem, Seerole Mandal, Mahabubabad District, Telangana State - 506381, have changed my name to **AMGOTH RAVINDAR NAIK.** Henceforth, I shall be known as **AMGOTH RAVINDAR NAIK** for all purposes.

# సామాన్యులను “చీటింగ్“ చేస్తున్న చిట్ ఫండ్ కంపెనీలు

**బాధిత కుటుంబాలకు అండగా నిలిచే వారెవ్వరు..**

**దిక్కుతోచని స్థితిలో చిట్ ఫండ్ బాధితులు.**

**హనుమకొండలో రోజురోజుకు పెరుగుతున్న చిట్ ఫండ్ బాధిత కుటుంబాలు**

**కనకదుర్గ , అక్షర చిట్ ఫండ్స్ లో బాధితుల ఆందోళన**

*ప్రభాతవార్త సుబేదారి:*

గత కొద్ది రోజుల క్రితం కనకదుర్గ చిట్ ఫండ్ లో బాధితుడు ప్రతాప్ ను చిట్ ఫండ్ లో వేసుకున్న పైసలను అడగగా ఇవ్వకుండా నెలలు సంవత్సరాలు గడిచిన ఆఫీసుల వెంట తిరిగి తిరిగి బాధితుడు చిట్ ఫండ్



లో ధర్నాకు దిగగా ఆ చిట్ ఫండ్ లోనే రాత్రి తాళం వేసి చిట్ ఫండ్ లో వదిలేసి వెళ్లడం జరిగింది , ఈ ఘటన మరవకముందే గురువారం రోజు ఉదయం హనుమకొండ నక్కలగుట్టలోని అక్షర చిట్ ఫండ్ ఎదురుగా బాధితులు ఆందోళనకు దిగారు పైసా పైసా కూడబెట్టుకుని ఎన్నో ఆశలతో అక్షర చిట్ ఫండ్ లో దాచుకున్న డబ్బును ఇవ్వకుండా నెలలు సంవత్సరాలు తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగిన పట్టించుకునే నాధుడే లేకుండా పోయింది ఈ క్రమంలో గురువారం రోజు బాధిత కుటుంబాలు కుటుంబ సభ్యులతో డబ్బు చప్పులతో అక్షర చిట్ ఫండ్ ఎదుట ఆందోళన చేశారు ఇప్పటికైనా చిట్ ఫండ్ కంపెనీల యొక్క ఆగడాలకు అడ్డుకట్ట వేసి బాధిత కుటుంబాల తరఫున నిలబడాల్సిందిగా బాధితులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు

# అలవాటు పడ్డ బుర్ర... వాళ్లు మారరు !

**పట్టుబడుతున్న అవినీతి తిమింగలాలు !**

*( పరకాల ప్రభాత వార్త )*

లంచావతారాలు వరుసగా పట్టుబడుతున్న పద్ధతి మార్చుకోవడం లేదు. అలవాటు పడ్డ బుర్ర... అస్సలు మారరు. తేరగా వచ్చిన సొమ్ము దండుకోవడంలో పీల్చి పిప్పి చేసే రకాలు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి అవినీతిపై సమరం కొనసాగిస్తోంది. గతంలో కాంగ్రెస్ పాలన కాలంలో లంచం ఇవ్వనిదే పని జరిగేది కాదని అనుభవజ్ఞులు చెబుతున్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతిపై సమర శంఖారావం పూరించడం గమనార్హం. అవినీతికి పాల్పడిన వారిని పూర్తిగా ఉద్యోగ బాధ్యతల నుంచి తొలగించినప్పుడే అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని పలువురు చెబుతున్నారు. సస్పెండ్ చేయడం వల్ల తిరిగి ఉద్యోగ బాధ్యతలు చేపట్టినప్పుడు సస్పెండ్ అయిన కాలమంతా వేతనం చెల్లించాల్సి ఉంటుందని చెబుతున్నారు. నెల నెల ఇచ్చే వేతనం సరిపోవడం లేదా ? ఒక్కొక్కరికి వేలాది రూపాయల వేతనం ఇస్తోంది. ప్రభుత్వం ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తూ తిరిగి ఆ ప్రజలకే పనులు చేయాలంటే తప్పనిసరి లంచం ఇవ్వాల్సిందేనా? అని ప్రశ్నిస్తున్నారు. అవినీతికి పాల్పడే వారిని తొలగించి నిజాయితీపరులైన నిరుద్యోగులకు కొలువులు ఇస్తే భయం భక్తితో పని చేయరా అని చేష్టలుడిగిన నిరుద్యోగుల తల్లిదండ్రులు అంటున్నారు.

# అక్రమ నిర్మాణాలపై కమిషనర్ కు వినతి పత్రం

*పరకాల, ఫిబ్రవరి 21, (ప్రభాత వార్త )*

పరకాల పురపాలక సంఘం మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ గృహ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ పరకాల పట్టణంలోని 4,9,15,18,19, వార్డుల పరిధిలో బహుళ అంతస్తుల నిర్మాణాలు ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్నాయని, వ్యాపార సముదాయాలు సైతం అనుమతి మేరకు కాకుండా ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు నిర్మిస్తున్నారన్నారు. పరకాల టౌన్ ప్లానింగ్ విభాగం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. నిర్మాణాలు అనుమతులు లేకుండానే పట్టణ పరిధిలో నూతన భవన నిర్మాణాల పట్ల విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ముల్కనూరు మహిళా డైరీని సందర్శించిన రాయపర్తి గురుకుల విద్యార్థులు

*..రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 21*

రాయపర్తి :పి ఎమ్ ఎస్ ఎచ్ ఆర్ ఐ పథకంలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల ,రాయపర్తి విద్యార్థులను ఫీల్డ్ విసిట్ లో భాగంగా ముల్కనూర్ మహిళా డైరీ కో ఆపరేటివ్ సొసైటీ కి



తీసుకువెళ్ళడం జరిగింది. ముందుగా సహకార బ్యాంకు కి తీసుకువెళ్లి అందులో జరిగే వివిధ కార్యక్రమాలను వివరించారు. తరువాత విద్యార్థులు ముల్కనూర్ డైరీ ఫారం లోని వివిధ రకాల యంత్రాలను పరిశీలించి, ఆధునిక పద్ధతులలో పాల సేకరణ, పాల ప్యాకెట్ తయారీ విధానం, సరఫరా గురించి అధికారులు వివరించడం జరిగింది. గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకువెళ్లడం ద్వారా మానసిక ఉల్లాసం పెంపొందడంతో పాటు, కొత్త విషయాలను నేర్చుకుంటారని ప్రిన్సిపాల్ సరిత తెలిపారు. ఒకరోజు పర్యటనలో విద్యార్థులు ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను పురస్కరించుకొని మసీదుల వద్ద ప్రభుత్వం సదుపాయాలు కల్పించాలి.

**కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేసిన ముస్లిం మత పెద్దలు**

*ప్రభాతవార్త సుబేదారి :*

రానున్న రంజాన్ పండగ సందర్భంగా హనుమకొండ ప్రాంతంలో ఉన్న మసీద్ కేంద్రాల వద్ద ప్రభుత్వం నుండి సదుపాయాలు కల్పించాలని కోరుతూ..శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్యకు కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు అజీజ్ మిర్జా వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అజీజ్ మిర్జా మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మసీద్ ల వద్ద మైనార్టీల కొరకు చల్లటి తాగునీరు, మసీద్ పరిసరాల్లో పరిశుభ్రత కొరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ ను కలసి వినతి పత్రాన్ని అందజేశామని ఆయన తెలిపారు... సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రంజాన్ మాసంలో మైనార్టీల కొరకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు...ఈ కార్యక్రమంలో హనుమకొండ వరంగల్ జిల్లాల మైనార్టీ అధ్యక్షుడు అజీజ్ మిర్జా,భాకీ భాయ్, బాబా భాయ్,అజహార్,హాజీ భాయ్, నవీద్, అక్బర్, అయూబ్, షేక్ గౌస్, ఎండి సుభాని, తదితరులు పాల్గొన్నారు



ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హేమంత్, ఈశ్వర్ పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం విద్యార్థులకు బహుమతులు అందజేసి, విద్యార్థులను అభినందించిన ..ఎంపీ కడియం కావ్య.

*ప్రభాతవార్త సుబేదారి:*

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం (ఫిబ్రవరి 21) సందర్భంగా హనుమకొండలోని నక్కలగుట్ట లో గల శ్రీ చైతన్య పాఠశాల హనుమకొండ 4 బ్రాంచి విద్యార్థులకు తెలుగు విభాగం ఆధ్వర్యంలో పద్య రచన పోటీలు మరియు తెలుగు భాష యొక్క గొప్పతనం గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విద్యార్థులకు బహుమతులు




(సర్టిఫికెట్స్, మెడల్స్, షీల్డ్) అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కడియం కావ్యగారు మాట్లాడుతూ... తెలుగు భాష మన మాతృభాష. మనం మన మాతృభాషలో ప్రావీణ్యత సంపాదిస్తేనే పరభాషలో కూడా సులభంగా ప్రావీణ్యత పొందవచ్చని అన్నారు. నేటి కాలంలో మన మాతృభాష అయిన తెలుగును ఒక చిన్న చూపుగా చూస్తున్నారు. కానీ మన మాతృభాష అయిన తెలుగును గౌరవించుకోవాలని తెలుగులో ఉన్న ప్రముఖ గ్రంథాలను మరియు మన ఇతిహాసాలను చదవాలని అప్పుడే తెలుగు యొక్క మాధుర్యం తెలుస్తుందని ఈ సందర్భంగా విద్యార్థులకు తెలియజేశారు. మన జీవితంలో ఎన్ని భాషలు నేర్చుకున్న కూడా మన తల్లి నుండి నేర్చుకున్న మాతృభాష ను మరువకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు. బహుమతులు గెల్చుకున్న విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, జోనల్ కోఆర్డినేటర్ జి.శివ కోటేశ్వరరావు, ఏ.జీ.ఎం. రాజేశ్వర్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ నలిని శ్రీ, పాఠశాల ఇన్చార్జి డి.నాగేశ్వరరావు తెలుగు ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాసాచారి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విహబ్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం

*ప్రభాతవార్త సుబేదారి :*

మహిళా సాధికారత దిశగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం, మ్యానుఫాక్చరింగ్ యూనిట్ ను ప్రణాళికతో ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డీఆర్డీఏ, విహబ్ అధికారులతో దామెర మండలం ల్యాదెల్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటుకు కలెక్టర్ సమీక్షించారు. ఉదయం ల్యాదెల్ల లో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను విహబ్( ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ హబ్ ) ప్రతినిధులు, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి కి, ఉత్పత్తి తయారీకి సంబంధించి వార్షిక ప్రణాళిక ను సమన్వయంతో రూపొందించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణకు అభ్యర్థుల ఎంపికను పూర్తిచేయాలన్నారు. వివిధ శాఖలను సమన్వయంతో పనిచేసేవిధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. మహిళా సాధికారత కు చేయూత అందించే విధంగా అన్ని శాఖల అధికారులను సమన్వయం చేయనున్నట్లు పేర్కొన్నారు. పరకాల నియోజకవర్గ పరిధిలోని మహిళా గ్రూపులకు ఏయే అంశాల్లో శిక్షణను నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణానంతరం మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ నెలకొల్పడానికి ఉన్న అవకాశాలను విహబ్ సహకారంతో అంచనా వేసేందుకు విహబ్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా అక్కడ పరిశీలించిన అంశాలను కలెక్టర్ కు వివరించారు. డీఆర్డీఏ, విహబ్ ఆధ్వర్యంలో ల్యాదెల్లలో నైపుణ్యాభివృద్ధి, మాన్యూఫాక్చరింగ్ హబ్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో మహిళలకు జ్యూట్ బ్యాగ్స్ తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్, తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను, వి హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్, అసోసియేట్ డైరెక్టర్ ఊహా సజ్జ, ఇతర అధికారులు పాల్గొన్నారు.




# పార్కింగ్ స్థలాలు లేవు... జంక్షన్ లే వ్యాపార కూడళ్ళు !

**రోడ్డుమీద వాహనాలు నిలిపితే జరిమానా పాత్ వేలు దర్జాగా కబ్జా**

**తోపుడు బండ్లదే రాజ్యం చోద్యం చూస్తున్న పురపాలకం పోలీస్**

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల పాత తాలూకా ఆనాడు కరీంనగర్ జిల్లాలో ఉండేది. క్రమేణ పరకాల, శాయంపేట, రేగొండ,చిట్యాల, మొగుళ్లపల్లి, భూపాలపల్లి మండలాలను కలుపుకొని నియోజకవర్గంగా, సబ్ డివిజన్ గా విలసిల్లింది. వ్యవసాయ పంట ఉత్పత్తులకు వ్యాపార కేంద్రంగా ఏర్పడింది. పోరాటాల గడ్డగా పేరుగాంచిన పరకాల నియోజకవర్గ కేంద్రం వెలవెలబోతోంది. ఒకప్పుడు వ్యాపార కేంద్రంగా విలసిల్లిన పరకాల వ్యాపారస్తులు తోపుడుబండ్ల వారు తమ షాపుల ముందే పండ్ల బండ్లు పెట్టుకొని ఫాత్ వేలను దర్జాగా కబ్జా చేసి ఇండ్ల మాదిరిగా తోపుడు బండ్లను పెట్టుకొని వేలాది రూపాయలు అద్దె చెల్లించి వ్యాపారం చేసుకుంటున్న వారికి ఆటంకాలు కల్పిస్తూ నష్టాలకు గురిచేస్తున్నారు. ఇప్పటికే చాలామంది వ్యాపారులు భూపాలపల్లి మండలాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చేయడంతో పరకాల లోని వ్యాపారస్తులు షాపులు ఖాళీ చేసి భూపాలపల్లి మండల కేంద్రానికి వలస వెళ్లిపోతున్నారు. ఉన్న కొద్దిమంది వ్యాపారులు తోపుడు బండ్ల వారు చేయబట్టి వ్యాపారాలు లేక వెలవెలబోతున్నారు. రోడ్డుమీద వాహనాలు.... జరిమానాలు నడిరోడ్డు మీద కొనసాగుతున్న తోపుడు బండ్ల పండ్ల వ్యాపారం వేలాది రూపాయలుగా కొనసాగుతోంది. రోడ్డు మీదనే తోపుడు బండితో పాటు ఇండ్ల లాగా డేరాలు వేసుకొని అక్కడనే తినడం, తాగడం ఇలాంటి చర్యలకు పాల్పడి మమ్మల్ని ఇక్కడి నుంచి తొలగిస్తే సామూహిక ఆత్మహత్యలు చేసుకుంటామని హెచ్చరించడం తోపుడు బండ్ల వారు బెదిరించడం బరితెగింపు చర్యలకు నిదర్శనం కాదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ పార్కింగ్ స్థలాలు కరువు! నాలుగు బాటలే వ్యాపార కూడళ్ళు పరకాల పరకాల సంఘం పరిధిలో పార్కింగ్ స్థలాలు కరువు. నియోజకవర్గ కేంద్రమైన పరకాలలో విశాలమైన ప్రధాన రహదారులు నిర్మించాలని నిధులు కేటాయించారు. ఆ నిధులతో నాలుగు చోట్ల జంక్షన్లు ఏర్పాటు చేయాలనే ధ్యేయంతో పనులు ప్రారంభించారు. అందులో అంబేద్కర్ సెంటర్, మొగుళ్ళపల్లి క్రాస్, వెల్లంపల్లి (అంబాల )క్రాస్ లలో జంక్షన్ ఏర్పాటు అయినాయి. ప్రధాన కూడలి అయిన బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ ఏర్పాటుకు రాజకీయం అడ్డుపడుతోందని స్థానికులు అంటున్నారు. ఆ సాకును అడ్డుపెట్టుకొని తోపుడు బండ్ల వారు నడిరోడ్డు మీదనే సంసారాలు వెలుగబెడుతున్న విధంగా ఫాత్ వే ఆక్రమించుకొని నిర్భయంగా తోపుడు పండ్ల మీద వ్యాపారాలు కొనసాగించడం గమనార్హం. మూడు శాఖల పనితీరు నిర్వీర్యం ! రహదారులపై రద్దీని క్రమబద్ధీకరించడానికి పనిచేయాల్సిన మూడు శాఖల అధికారులు నిర్వీర్యం అని చెప్పవచ్చు. ట్రాఫిక్ జామ్ లను అరికట్టడానికి పోలీస్ వ్యవస్థ, రహదారుల నిర్వహణ పట్ల ఆర్ అండ్ బి అధికారులు, పట్టణ సొగసు కోసం పురపాలకులు తీసుకోవాలని పలువురు అంటున్నారు. ప్రజల నుంచి పన్నుల రూపేణ వసూళ్లు చేసి వేతనాలు తీసుకుంటూ గడపడమే విధి నిర్వహణ గా ఆ మూడు శాఖలు విధులు నిర్వహిస్తున్నారా? అని జనం ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ తోపుడు బండ్లోళ్లదే రాజ్యం పరకలలో తోపుడు బండ్ల రాజ్యం. వారితో ఎవరైనా బేరం ఆడితే ఏనాడైనా కొన్న ముఖమేనా అని ఏకీపారేయడం వారి రివాజు. నడిరోడ్డు మీద ఇంత తంతు కొనసాగుతున్న పురపాలకులు, పోలీసులు, రోడ్డు భవనాల శాఖ చోద్యం చూస్తున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి వెల్లంపల్లి, అంబాల, హన్మకొండ రహదారిలో అర్ధాలుగా ఫాత్ వే లను కబ్జా చేసి అడ్డాలు ఏర్పాటు చేసి అద్దెలకిచ్చుకుంటూ లక్షలాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. అలాగే పరకాల హుజురాబాద్,పరకాల హన్మకొండ ప్రధాన రహదారుల్లోనూ తోపుడు బండ్ల పండ్ల వ్యాపారులదే రాజ్యం. ప్రభుత్వంతో పనిచేయించుకోవడం ప్రజల హక్కు. అయితే అధికారులు కాలరాస్తున్నారనేది జనం వ్యాఖ్య. అడ్డా చూపించిన పెట్టరాయె జనాలకు ఆటంకం ఏర్పడుతోందని పశువుల సంత ప్రదేశం పండ్ల వ్యాపారులు తోపుడు బండ్లు పెట్టుకోవాలని గతంలో అధికారులు అడ్డా చూపించారు. అయినా ససే మేరా అంటూ యధా స్థానంలోనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. గో మాంస విక్రయదారులను పట్టణంలో విక్రయాలు జరపవద్దని అంటే వారు పట్టణ శివారులో మహమ్మద్ ఖాసిం తోట సమీపంలో భూమి ఖరీదు చేసి విక్రయాలు జరుపుతున్నారని ప్రజలు చెబుతున్నారు. దీనిని బట్టి చూస్తుంటే ప్రధాన కూడళ్ళు,రహదారులు తోపుడుబండ్ల వారి జాగిరేమో? అనిపిస్తోందని ప్రజలు అంటున్నారు. జంక్షన్ నిర్మాణం జరిగితే!? బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ నిర్మాణం జరిగినట్లయితే రహదారి వెడల్పు అవుతుంది. అలాగే పాత్ వేల నిర్మాణం చేసినట్లయితే తోపుడు బండ్ల ఆకృత్యాలకు బ్రేకు పడినట్లు అవుతుంది. అప్పుడు బస్ స్టేషన్ జంక్షన్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరగకుండా నియంత్రించవచ్చు. అలాగే చౌరస్తా సెంటర్ వద్ద అడ్డగోలుగా పెట్టే ఆటోలకు కూడా చెక్ పెట్టినట్లవుతుంది. నియంత్రించే అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్లనే తోపుడు బండ్లోళ్ళు, ఆటో లోళ్ళు బరితెగించి పోతున్నారని స్థానికులు ఈసడించుకుంటున్నారు.





# హన్మకొండ వార్త

## మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..!

**అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర. ..**

**శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.**

*శాయంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*

భూపాలపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేసిన ప్రజల నాయకుడని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కావాలనే గండ్ర పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని, బిఆర్ఎస్ పార్టీకి గండ్ర కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక భూపాలపల్లిలో జరిగిన రాజలింగమూర్తి హత్యను రాజకీయం చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో కోర్టు కేసులో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పై అనవసరమైన ఆరోపణలు చేయడం సరికాదని, ఇలాంటి హత్య రాజకీయాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నడూ జరగలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి నాయకత్వంలో హత్యా రాజకీయాలు లేవని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేసిన మహోన్నతమైన నాయకుడు గండ్ర అని ఈ సందర్భంగా వెల్లడించారు. ఇలాంటి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొత్తేమి కాదని, ఇరువర్గాల మధ్య భూ వివాదంలో అతడి హత్య జరిగిందని దానిని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు రుద్దడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు పద్ధతి మార్చుకొని ప్రజలకు ఇచ్చిన ఆర్ గ్యారంటీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడిపే విజయవిజయ్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, యూత్ మండల అధ్యక్షుడు మారేపల్లి మోహన్, కరణ్ బాబు, మస్కె భాస్కర్, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు వెంకట్ పాల్గొన్నారు.



## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలి...

*కలెక్టర్ ప్రావిణ్య..*

*ప్రభాతవార్తా సుబేదారి:*

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలులో వచ్చేనెల (మార్చి) 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణపై సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ, పాఠశాల విద్య, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, పోస్టల్, ఆర్టీసీ, ఎన్పీడీసీఎల్, తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న వివిధ అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మార్చ్ 5వ తేదీ నుండి ప్రారంభమవుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎక్కడా కూడా ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షల నిర్వహణకు మొత్తం 55 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 39980 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను రాయనున్నారని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు సంబంధిత తేదీలలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. పరీక్ష ప్రశ్న పత్రాలు పరీక్షా కేంద్రాలకు తీసుకెళ్లడం, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను పోస్ట్ ఆఫీస్ కు తీసుకెళ్లడం వరకు పరీక్ష అధికారులు పోలీస్ భద్రత మధ్యనే చేయాలన్నారు. పరీక్ష కేంద్రాలు ఉన్న ప్రాంతంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్యసేవలను అందించే విధంగా ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష తేదీలలో విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల తేదీలలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఈవో వాసంతి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఏసీపీ దేవేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి.

**ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి.**

**పీఓలు, ఏపీఓ, ల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వ కుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. రాజ్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, పర్యవేక్షకులు సలీమ్, శివకుమార్, తదితరులు ఉన్నారు.

# కలెక్టర్ సార్ రైతులకు న్యాయం చేయండి.

కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి..

బాండ్ మొక్కజొన్న సాగులో రైతులను దగా చేసిన కంపెనీల డీలర్లు..

విచారణ చెప్పడతానని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్.





**ములుగు జిల్లా ప్రభాత వార్త,** కార్పొరేట్ కంపెనీల డీలర్ల చేత దారుణంగా మోసపోయిన మొక్కజొన్న రైతులను కాపాడలని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి జిల్లా కలెక్టర్ దివాకర టీ ఎస్ ని కోరినారు. శుక్రవారం నర్సింహా మూర్తి రైతులతో పాటు కలిసి వినతిపత్రం అందజేశారు. సింజెంట, హైటెక్, మోన్ సెంట వంటి మొక్కజొన్న విత్తనాలు వేసి వెంకటాపురం, వాజేడు, మండలాల రైతులు నష్టపోయారని తెలిపారు. బహుళ జాతి విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలను అడ్డుపెట్టుకొని కొంతమంది దళారుల అవతారం ఎత్తి రైతులను దగా చేస్తున్నారని అన్నారు. విదేశీ విత్తన ఉత్పత్తి కంపెనీలను అనుమతులు లేకుండా గత కొన్నేళ్లుగా మొక్కజొన్న విత్తనాలు ఇచ్చి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని వివరించారు. సింజెంట మొక్కజొన్న 4000 ఎకరాలు, హైటెక్ మొక్కజొన్న ఐదు వేల ఎకరాలు, మోన్సెంట్ వెయ్యి ఎకరాల్లో రైతుల చేత వ్యవసాయం చేపిస్తున్నట్లు కలెక్టర్ కు తెలిపారు. బాండ్ వ్యవసాయం అని నోటి మాట చెప్పి కంపెనీతో ఆర్గనైజర్లు ఒప్పందం చేసుకొని రైతులకు రావలసిన ప్రయోజనాలను ఆర్గనైజర్లు తన్నుకు పోతున్నారని అన్నారు. సింజెంట మొక్కజొన్న విత్తనం ఎకరానికి మూడు టన్నులు వస్తుందని, హైటెక్ మొక్కజొన్న నాలుగు టన్నులు వస్తుందని, టన్నుకు ఇరవై ఎనిమిది వేలు ధర ఇస్తామని నమ్మబలికి నట్లు వివరించారు. పంట చేతికి వచ్చే సమయానికి మొక్కజొన్న కండెలు తప్ప గింజ ఎక్కలేదని, దిగుబడి ఎకరానికి ఒక టన్ను మాత్రమే వచ్చినట్లు రైతులు కలెక్టర్ ముందు వాపోయారని తెలిపారు. దిగుబడి తగ్గి నష్టపోయామని కంపెనీల ఆర్గనైజర్లను అడిగితె మొఖం చేటే స్తున్నారని అన్నారు. నష్టపరిహారం ఇవ్వం పొమ్మని అంటున్నారని కలెక్టర్ కు తమ సమస్య ను వివరించినట్టు ఆయన తెలిపారు. సింజెంట, హైటెక్, మోన్సెంట మొక్కజొన్న పంటలు వేసి దిగుబడి రాక నష్టపోయిన రైతులకు కంపెనీల నుండి నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని కలెక్టర్ ని కోరినారు. కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కంపెనీ ఆర్గనైజర్లు, రైతులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వాస్తవాలు తెలుసు కొని రైతులకు ఖచ్చితంగా న్యాయం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.

# ములుగు వార్త

## వన్యప్రాణుల వేట కోసం విద్యుత్ తీగలు అమర్చితే చట్టపరమైన చర్యలు తప్పవు.

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్.**



**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,** ములుగు జిల్లాలో ఇటీవల కొంత మంది రైతులు, వేటగాళ్లు వన్య ప్రాణుల కోసం అమర్చిన కరెంట్ తీగల వలన ములుగు మండలం అబ్బపూర్ గ్రామ సమీపంలోని మొక్కజొన్న తోట వద్ద ఒక మహిళా చనిపోగా, మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఒక మగ వ్యక్తి గాయాల పాలయిన ఘటన పాఠకులకు విధితమే. దీని పై స్పందించిన ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పి. ఐపీఎస్ జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మరే ఇతర ప్రజల ప్రాణాలకు హానిగలకుండా ములుగు జిల్లాలో వన్య ప్రాణుల వేట కోసం కరెంట్ తీగలు అమరుస్తున్న వారిని గ్రామాల వారిగా గుర్తించి వారిపై జిల్లా పోలీస్ అధికారులు బైండోవర్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ సమక్షంలో ములుగు డి.ఎస్.పి,సీఐ,ఎస్ఐ ద్వారా తేదీ 05.02.2025 నాడు ఈ కరెంట్ తీగలు అమర్చడం వలన కలిగే ప్రమాదాలు, ఈలాంటి కేసులలో నేరస్థులు చట్టపరంగా ఎదుర్కొనే జైలు శిక్షలు గురించి, ఈలాంటి నేరాలు చేసే వారి గురించి ముందోస్తూ సమాచారం ఇచ్చిన వారికీ 5,000/ రూపాయల నగదు బహుమతి ప్రోత్సహం అని , ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన రావడం జరిగింది, తేది 10022025 నాడు రాత్రి అబ్బపూర్ గ్రామ శివారులో, తేది 19022025 నాడు రాత్రి కుమ్మరపల్లి గ్రామ శివారులో పంట పొలాల్లో వన్య ప్రాణుల వేట కోసం కొంత మంది వేటగాళ్లు కరెంట్ తీగలను అమర్చినట్లు స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు ములుగు ఎస్సై వెంటనే సంఘటన స్థలంకి వెళ్లి వాటిని తొలగించడం జరిగిందనీ, ఆ కరెంట్ తీగలు అమర్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. దీని వలన రాత్రి సమయంలో పొలాలకు వెళ్లే రైతుల ప్రాణాలకు ప్రమాదం తప్పిందన్నారు, పై సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచి వారికీ 5000/ నగదు బహుమతి ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. ఈ లాంటి వినూత్న ప్రోగ్రాం నిర్వహించి నటువంటి ములుగు డిఎస్పి రవీందర్, ములుగు సిఐ వి.శంకర్, ములుగు ఎస్సై సిహెచ్. వెంకటేశ్వరావుని ఎస్పీ అభినందించారు. ఈ విధంగా వన్య ప్రాణులు వేట కోసం ఎవరైనా కరెంటు తీగలు అమర్చినట్లయితే చట్టపరమైన కఠిన చేర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ .పి ఐపిఎస్ తెలిపారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన మాట నిలుపుకోవాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు చంటి భద్రయ్య**

**వెంకటాపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** తెలంగాన ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం వెంకటాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోస్టాఫీసు కార్యాలయం వద్ద పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టి యు ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా అమలు చేయాల్సిన భాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఉన్నదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యకారులు చేసిన పోరాటాలు, త్యాగాల వల్లనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని అన్నారు. ఆలాంటి ఉద్యమ కారులను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, ఈ ప్రభుత్వం కూడా ఉద్యమకారులు పట్ల నిర్లక్షం వహిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి యేడాది న్నర కావస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ఇప్పటికైనా 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిన ఉద్యమ కారుల ఆకాంక్షను నెరవేర్చ వలసిన అవసరం ఉన్నదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షులు దగ్గు ప్రభాకర్ రావు ,సీనియర్ ఉద్యమకారులు అబ్బా గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రహిమొద్దీన్, మాజి ఎంపీటీసీ గాజుల శ్రీనివాస్, నర్ర భద్రయ్య, శెట్టి శ్రీధర్, రెడ్డి పరుషరాములు, జర్పుల రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

### ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త :** జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో మాదకద్రవ్యాల నిషేధం ( నార్కోటిక్ డ్రగ్స్ )పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారా? లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యాంటీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించా లన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టలని అన్నారు. కేవలం పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదక ద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు



సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇక ముందు జరిగే యాంటి నార్కోటిక్ సమావేశాలకు ఆయా శాఖల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధంపై నిర్వహించిన కార్యక్రమాల నివేదికను తయారుచేసి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా నిషేధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, డి సి ఆర్ బీ డీఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి, డిఇఓ వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు మిడుదల వెంకన్న



**. గోవిందరావుపేట: ప్రభాతవార్త.** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని శుక్రవారం నాడు తెలంగాణ ఫోరం మండల అధ్యక్షులు మిడిదుల వెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం పెన్షన్ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం తదితర హామీలను అమలు చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఉద్యమకారులకు త్వరితగతిన గుర్తింపు కార్డులు, ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత, బస్సు పాసులు, అలాగే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్లు కేటాయించాలని కోరుతూ పోస్ట్ కార్డు ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రికి పోస్ట్ చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దర్శనాల సంజీవ, కొండి రమేష్, రెడ్ల శ్రీనివాస్, బై కానీ ఒదెలు, యాస పూలమ్మ, సామ సరోజన, పాల్గొన్నారు.

# లింగాల రోడ్డు పనులకు మోక్షం ఎప్పుడో.?

### నిర్లక్షపు నిడలో రోడ్డుపనులు వదిలేసె,,
### వాహనాలు అదుపుతప్పి నిత్యం ప్రమాదాలు,
### చేసినకాడికి బిల్లులు వస్తెనె పనులని కాంట్రాక్టర్ మోరా యించె.



**తాడ్వాయి ప్రభాతవార్త(21 ఫిబ్రవరి)** ఆదివాసీలు నివశించే గ్రామాలకు రోడ్లనిర్మాణం పైనిర్లక్షం చేస్తున్నారు. మండలంలోని లింగాల గ్రామం పూర్తిగా తాడ్వాయి మండల కేంద్రానికి దూరంగా విసిరి పారేసినట్లు ఉంటుంది. పస్రానుంచి వేల్లే ఈరోడ్డు 50 కిలోమీటర్లు ఉంటుంది. మొదటగా25 కిలోమీటర్లకు ఒడ్డుగూడెం దాకబీటీరోడ్డు నిర్మించారు. ఇక్కడినుంచి కొడిశల మరొక5 కిలోమీటర్లు ఉంటుది ఇక్కడికి బీటీవేశారు. కొడిశలనుంచి లింగాల గ్రామం ధాకబీటికోసం మొరంపోసి వదిలోశారు ఆరునెలలు కావస్తుంది. రోడ్డుకుమోక్షం లభించడంలేదు. మారుమూలన ఉంటున్న గిరిజనులకు రోడ్డుమంజూరి చేశారంటె ఎంతోసంతోస పడ్డారు. ఎంతోకాలానికి రోడ్డువచ్చిందని, ఇకమనకు కష్టాలు ఉండవని అనుకున్నారు. కాని కాంట్రాక్టర్ ఇలామోసం చేస్తాడని కళలోకూడ అనుకోలేదని గిరిజన ప్రజాప్రతినిధులు కూడ నిర్లక్షాన్ని తూర్పార పడుతున్నారు. ప్రభుత్వలక్షాన్ని నీరు గారుస్తున్నారని, ఆరోపిస్తున్నారు. దేవుడు వరం ఇచ్చినా పూజారి దీవించలేదు. అనేచందంగా మాలింకగాల రోడ్డు దౌర్భగ్యం ఉందంటున్నారు. ఈరోడ్డుపై తరచు ప్రమాదాలు! లింగాలకు వెల్లెరోడ్డుపై తరచు ప్రమా దాలు జరుగుతున్నాయి. బందాల, బొల్లెపెల్లి, పోచాపురం, అలిగూడెం, నర్సాపురం, ఈగ్రామాలప్రజలు ప్రయాణించి కొడిశల క్రాస్ వచ్చిరోడ్డుకు చేరుకోవాల్సి ందే మొరంరోడ్డుపై ప్రయాణించి పస్రాకు చేరు కుంటున్నారు. వాహనాలుబైకులు అదుపు తప్పి బోల్తా పడుతున్నాయి. పెద్దవాహనాలు అదుపు తప్పి అడవిలోకి పోవడం చెట్టును డికొంటున్నాయి. పలుగ్రామాల గిరిజనులు ప్రణాలు తీస్తున్న రోడ్డు కాంట్రాక్టర్ ను అధికారులును ద్వజమెత్తారు. ఆర్ అండ్ బి అధికారుల పట్టింపేది? అధికారులు కూడ పట్టించు కోవడంలేదు. కోట్లాదిరూపాయలను ప్రభుత్వం మంజూరిచేస్తె ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్లక్షంమూలంగా పనులను పర్యవేక్షన చేయకపోవడమే కారన మని అన్నారు. కాంట్రాక్టర్ ను నిలదీయక పోవడం, జరిగింది. పనులు కాలయాపన చేయడంతొ నిధులు వాపస్ పోయాయని తెలుస్తుంది. మారుమూల ప్రాంత గిరిజనులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, పలుగ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# తునికాకు టెండర్లకు మోక్షం

### పి సి సి ఎఫ్ దిబ్రియాల్ కు వినతిపత్రం సమర్పన,,
### స్పందించి టెండర్లను చేపట్టేందుకు సుముకత వ్యక్తం,
### హర్షంవ్యక్తం చేసిన రాష్టగిరజన సంఘం.




**తాడ్వాయి ప్రభాతవార్త (21ఫిబ్రవరి)** ఏజెన్సిప్రాంతం అయిన ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో రద్దుచేసిన తునికాకు టెండర్లను తిరిగి చేపట్టాలని రాష్టకమిటితో పాటు ములుగుజిల్లానాయకులు వెల్లి అటవీశాఖ పి సి సి ఎఫ్ ఓ దోబ్రియాల్ ను కలిసి తునికాకు బోనస్ ,టెంటర్లు నిర్వహన పై ఒప్పుకున్నట్లు తెలిపారు. నెలలో తునికాకు టెండర్లు పూర్తికావచ్చుని తెలిపినట్లు చెప్పారు. బోనస్ డబ్బుల చెల్లింపుల్లో మండలాల వారిగా పరశీలించి చెప్పుతామని అన్నట్లు జిల్లానాయకులు తెలిపారు. గిరిజన సంఘాల పోరాటం పలితమె పి,సిసి ఎఫ్ ఓ ఒప్పుకుని కింది అధికారులకు ఆదేశాలు జారిచేస్తామని అన్నట్లు తెలిపారు. ఏదిఏమైన గీరిజన ప్రజలకు న్యాయం జరిగేవిదంగా చర్యలు తీసుకుంటామని తెలిపిన్నట్లు అన్నారు. మాగిరిజనసంఘం కూడహర్షం వ్యక్తంచేశారని తెలిపారు. ములుగు జిల్లాలని తమ్మిదిమండలాల ప్రజలు, ఉమ్మడివరంగల్ జిల్లాలకు చెందిన అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగు తుందన్నారు. కిందిస్తాయిలో జరుగుతున్న విషయాలు తనదృష్టికి రావడంలేదని అన్నట్లు తెవుపారు.

# గిరిజన సొసైటీల ద్వారానే ఇసుక క్వారీలను నిర్వహించాలి

### మంగపేట ఫిబ్రవరి21, ప్రభాతవార్త.




చందా లింగయ్య ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన ఆదివాసీలు హైదరాబాద్ ప్రజా భావన్ లో ఆదివాసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు చందా లింగయ్య గారి ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా. ములుగు జిల్లా గిరిజన ఇసుక సొసైటీల అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి నూతన ఇసుక పాలసీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలకు నష్టం జరుగుతుందని గిరిజన సొసైటీల



ద్వారానే ప్రభుత్వం ఇసుక నిర్వహించాలని విన్నవిస్తూ వినతిపత్రాన్ని అందజేశారు ఉపముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలు హక్కులకు గిరిజన ఇసుక సొసైటీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తదనుగుణంగానే నూతన ఇసుక పాలసి ఉంటుందని ఒక క్యూబిక్ మీటర్ మీద ప్రస్తుతం ఉన్న ధరలకు తగ్గట్టుగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు ఈకార్యక్రమంలో గిరిజన సంఘలా నాయకులు దబ్బకట్ల. సుమన్. వట్టం శుభద్ర ముద్దబోయిన. రవి, టింగా. బుచ్చయ్య, ఈసం. రాజు, గోగ్గాలి. రామకృష్ణ, పుసం. కార్తిక్. ప్రశాంత్. మడి. శోభన్ మొదలగు వారు పాల్గొన్నారు

# ప్రత్యేక పూజలు నిర్వహించిన వేముల

### నార్కట్‌పల్లి,ప్రభాతవార్త ఫిబ్రవరి 21

మండలంలోని అమ్మనబోల్ గ్రామానికి చెందిన ఇంద్రారెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన కందూరు పండుగ కార్యక్రమంలో నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందరూ చల్లగా ఉండాలని ప్రార్థించారు. ఆయన వెంట బండ సాగర్ రెడ్డి, బింగి కొండయ్య, పుల్లెంల అచ్చాలు, సిద్దగోని స్వామి గౌడ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డు బాబురావుకి డాక్టరేట్

### చిట్యాల, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన బొడ్డు బాబురావు కు మనం ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్ లో గురువారం రాత్రి డాక్టరేట్ అవార్డు పొందడం పట్ల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ హర్షం వ్యక్తం చేశారు. సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా బొడ్డు బాబురావు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు మనం ఫౌండేషన్ గుర్తించి ఈ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనం లో గురువారం రాత్రి మాజీ బి.సి కార్పొరేషన్ చైర్మన్ ఒకలా భరణం క్రిష్ణ మోహన్ , డాక్టర్ ఆది నారాయణ, రిటైర్డ్ జడ్జి నేరళ్ళ మాల్యాద్రి చేతుల మీదుగా బాబురావు అవార్డు పొందటం శుభపరిణామం అని కొనియాడారు.



# సొసైటీ ఎరువుల దుకాణాలను అకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### ఎరువులను ఎమ్మార్పీ ధరలకే రైతులకు విక్రయించాలి

### మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం అందించాలి.

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి

*వరంగల్ కలెక్టరేట్ (వర్ధన్నపేట) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*

ప్రభుత్వం సొసైటీల ద్వారా పంపిణీ చేస్తున్న ఎరువులను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి సూచించారు. శుక్రవారం జిల్లాలోని వర్ధన్నపేట మండలం నల్లబెల్లి, పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామాల్లో గల కర్షక సేవ సహకార సంఘాలను (సొసైటీ) ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల దుకాణాలను కలెక్టర్ సత్య శారదా దేవి ఆకస్మికంగా సందర్శించి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, మందులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఎరువులు కొనుగోలు చేయుటకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా యూరియాను ఎక్కువగా వినియోగించే కుండా అవసరం మేరకే ఉపయోగించాలని సూచించారు. నల్లబెల్లి ప్రభుత్వ హై స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నారా...? మధ్యాహ్న భోజన వివరాలను ఆరా తీసిన కలెక్టర్. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం లోని నల్లబెల్లి విద్యానగర్ లోని ప్రభుత్వ ఉన్నంత పాఠశాలను శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన మెనూ వివరాలను పై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. వారికి పరీక్ష ప్యాడులు నోట్ బుక్స్ పెన్నులను కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... కష్టంతో విద్యను అభ్యసించే వద్దని, ఇష్టంతో చదివి బావి భారత పౌరులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు అనంతరం విద్యార్థుల కోరిక మేరకు కలెక్టర్ సత్య శారదా దేవి గ్రూప్ ఫోటో దిగారు. ఈ ఆకస్మిక తనిఖీలు ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాది గ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి నల్లబెల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారన్న సమాచారం అందుకున్న వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్, జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ కలెక్టర్ సత్య శారదా దేవి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో పేరుకుపోయిన పలు సమస్యలను



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

*నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సంపేట(అటానమస్‌లో) తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ప్రొ.మల్లం నవీన్ అధ్యక్షతన అంతర్జాతీయ మాతృబాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృబాష విద్యార్థులలో సృజనాత్మక




శక్తులను వెలికితీస్తుందని, మాతృబాషా మీద పట్టు ఉంటే ఇతర బాషలని సులభంగా నేర్చుకోవచ్చని, తద్వారా ఇతర బాషలను నేర్చుకోవడానికి మాతృబాష ఎంతో సహాయకారిగా ఉంటుందని, అంతేకాక వ్యక్తి సంపూర్ణ వికాసానికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగాధిపతి ఎస్.రజిత మాట్లాడుతూ గతానికి వర్తమానికి భవిష్యత్తుకు వారధి మాతృబాష అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగాధిపతులు ఎంఎంకే రహీముద్దీన్, హిందీ విభాగాధిపతి డా.బి.గాయత్రి, వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ, అకడమిక్ కోఆర్డినేటర్ డా.కంకాల సత్యనారాయణ, స్టాఫ్ సెక్రటరి డా. సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిట్స్ పాఠశాలలో...

బాలజీ విద్యాసంస్థల్లో భాగమైన అక్షర పాఠశాల, బిట్స్ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డా.ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ డా.వనజలు పాల్గొని మాట్లాడుతై విద్యార్థి ఆంగ్లబాషలో పడి మాతృబాషను మరువకూడదన్నారు. విద్యార్థులు తెలుగు బాషా ప్రాముఖ్యతను, మాతృబాష గొప్పతనాన్ని విద్యార్థులు పాటలు పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల సెక్రటరీ డా.రాజేశ్వర్‌రెడ్డి, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో....

మండలంలోని జల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాశాఖ అధికారి బి.సరళ అధ్యక్షతన కార్యక్రమంలో పాఠశాల, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో విద్యార్థులు, కవితలు పాటలు, నాటికలు, నృత్యాలు, ఘనంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాతృభాషలో మాట్లాడడం, రాయడం అనేది విద్యార్థులు చిన్నప్పటి నుండే అలర్చుకోవాలని వివరించారు. మాతృభాష సులువుగా వస్తేనే ఇతర బాషలు వస్తాయన్నారు. మాతృభాష యొక్క గొప్పతనాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.




# వరద సాయంలో అనర్హులకు లబ్ధి

### -అర్హులకు అందని సాయం

### -వరద సాయం వివరాలు ఇవ్వని అధికారులు

*బయ్యారం,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*

గత 8నెలల క్రితం కురిసిన భారీ వర్షాలతో వరదలు రాగా అనేకమంది రైతుల పంటపొలాలు నీటిలో మునిగిపోయాయి. మరికొంతమంది రైతుల భూముల్లో ఇసుక మేటలు పెట్టాయి. ఆ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం పంటనష్టపోయిన రైతులకు ప్రతి ఎకరాకు రూ.10వేల చొప్పున సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక అధికారులు మాత్రం సర్వేల పేరుతో కాలయాపన చేస్తుండడంతో బాధిత రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందలేదు. పరిహారం కోసం ఎదురుచూస్తున్నామని ఇప్పటి వరకు పంటసాయం అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరదల వల్ల ఏర్పడిన ఇసుక మేటలు తొలగించలేక, నష్టపరిహారం అందక రైతులు దుఖంలో మునిగిపోయారు. మండలంలో వేలమంది రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వేల ఏకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారులు నివేదికను ప్రభుత్వానికి పంపించారు. దీంతో బీడు భూములకు సైతం వరద సాయం అందజేశారని, పెద్దఎత్తున అనర్హులకు వరద సాయం ఇచ్చారని నిజమైన బాధితులకు మొండిచేయి చూపించారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై స్పష్టత రావాలంటే అర్హుల జాబితా వెల్లడైతేనే అందులో పేర్లు లేని రైతుల సంఖ్యపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీనిపై వ్యవసాయ శాఖ ఏవో రాంజీని వివరణ కోరగా తహశీల్దార్‌ని అడుగాలని చెప్పారు.

తహశీల్దార్ బి.విజయను పంట నష్ట వివరాలు అడుగగా సంబందిత వ్యవసాయ శాఖ అధికారుల వద్దే ఉంటాయని మా దగ్గర లేవని వివరణ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులను వివరణ కోరగా పంటనష్టపోయిన రైతుల జాబితా ప్రభుత్వానికి పంపడం వరకే తమ బాధ్యత అని పరిహారం ఎవరికి వచ్చిందో రాలేదో అనే వివరాలు తమ దగ్గర లేవని బ్యాంకులను సంప్రదించాలని చెప్పారు. ఇలా అధికారులు ఒకరిపై ఒకరు పొంతనలేని సమాదానాలు చెప్పడం వల్ల బాధిత రైతులకు న్యాయం జరిగే అవకాశం లేకుండా పోయింది. మేరక పొలాలకు, తోటలకు, బీడు భూములకు నష్టపరిహారం ఇస్తే వాస్తవ సాగుదారులకు అధికారులు ఏమి మేలు చేస్తారని ఇప్పటికైనా సర్వే జాబితాను రైతులకు అందుబాటులో ఉంచాలని, వరద సాయం ఎంతమందికి అందిందో అందలేదో పూర్తి సమాచారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

# అంగడి భూమి రక్షణ కై తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు

*హాసన్ పర్తి, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త.*

గ్రేటర్ వరంగల్ పరిధిలో ని 65వ డివిజన్ ఎల్లపూర్ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని, ముఖ్యంగా అంగడి భూమిని కాపాడలంటు శుక్రవారం ఎల్లపూర్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తు న హాసన్ పర్తి తహసీల్దార్ కార్యాలయం నకు చేరుకొని డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సర్వే నెంబర్ 246 లో సుమారు 12ఎకరాల భూమి, సర్వే నెంబర్ 316లో సుమారు 2.15 ఎకరాల భూమి ని గ్రామ అవసరా ల కోసం, అనేక దశబ్దాల క్రితమే గ్రామ పంచాయతీ కి దానం లేదా ఖరీదు ద్వారా ఇచ్చియున్నారని కమిటీ సభ్యులు తెలిపారు.పై సర్వే నెంబర్ లలో కొంత భూమి ని అప్పటి కేంద్ర మంత్రి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా 1973లో 2.00ఎకరాల భూమి ని చేపల బావి కి, 1988లో అప్పటి గ్రామ సర్పంచ్ గోలి రామకృష్ణారెడ్డి సమక్షంలో నాటి రాష్ట్ర మంత్రి పి. వి. రంగారావు సహకారంతో కొంత భూమిని మంచినీటి బావికి, పశువుల ఆసుపత్రికి, అంగడి నిర్వహణకు, ఉన్నత పాఠశాల ఆట స్థలానికి కేటాయించారని వినతిపత్రం లో సభ్యులు పేర్కొనడం జరిగింది. ఇట్టి వినతిపత్రం లు జిల్లా కలెక్టర్ కు, సై తం ఇవ్వాడం జరిగింది ని కమిటీ సభ్యులు తెలిపారు.




# ఫోటోగ్రాఫర్ పై దాడి చేయడం ఖండించిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 21*

రాయపర్తి మండల కేంద్రములో ఫోటోగ్రాఫర్ ఆధ్వర్యంలో మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులు పొగులకొండ అశోక్ గారు మాట్లాడుతూ నిన్న జరిగిన ఒక కార్యక్రమములో మా ఫోటోగ్రాఫర్స్ పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు.అందుకు కారణంగా ఈ రోజు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది.ప్రజలకు ఒక తీపిగుర్తులు అందచేసే ఒక ఫోటోగ్రాఫర్స్ మీద దాడి చేయడం తప్పు అని దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇక నుండి ఎక్కడైనా ఫోటోగ్రాఫర్స్ పై దాడి జరిగితే సహించేది లేదు అని అన్నారు ఈ కార్యక్రమములో నవీన్,అశారపువిష్ణు , మల్లేష్,రాజేష్,భరత్,నరేష్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రోటెక్షన్ గ్రూప్ కమాండర్ లొంగుబాటు

### వివరాలు వెల్లడించిన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

*వరంగల్ క్రైమ్, ప్రభాత వార్త*

నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రోటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా ఆలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయారు. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిపి అంబర్ కిశోర్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా (ప్రస్తుతం ఇతను ౘజెలులోవున్నాడు) మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో ౘచెతన్య నాట్య మండలి పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన కేషా రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో ౘచెతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారయణ రెడ్డికి ప్రోటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మవోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2022 డిసెంబర్ వరకు ప్రోటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్‌ను (ప్రస్తుతం మహరాష్ట్ర ౘజెలులో వున్నాడు) వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయన రెడ్డి ఆలియాస్ కొసా ప్రోటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టారని తెలిపారు. పాల్పడిన నేరాల వివరాలు పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో కల్సి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయబడిన సంఘటనతో పాటు, అబుజ్‌మడ్‌లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వనజం కేషే నిందితురాలు. లొంగుబాటుకు గల కారణాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితులుకావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దనంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని. పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.




## టి ఎస్ డబ్లు అర్ సొసైల్ వెల్ఫేర్ లో టాలెంట్ టెస్ట్ ప్రతిభా పురస్కారములు...

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో ఉన్న టి ఎస్ డబ్ల్యూ ఆర్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈనెల 28 జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మండల కేంద్రంలోని తెలంగాణ



సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థినులకు సైన్స్ టాలెంట్ టెస్టును ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్) నిర్వహించి పాఠశాల ప్రిన్సిపాల్ ఏ హేమలత చేతుల మీదుగా మంచి ప్రతిభ కనబరిచిన మొదటి ఐదుగురు విద్యార్థులకు బహుమతులను అందించినట్లు వారన్నారు వారిలో బి కళ్యాణి, ఎస్ అక్షిత, కే అక్షర, వి ప్రగతి, బి మేఘన లకు శంకర్ నారాయణ డిక్షనరీలు మరియు మెమొంటోలు అందించడం జరిగినదని అన్నారు ఈ కార్యక్రమంలో ఓ అన్నపూర్ణ , ఎం ఉమారాణి, పి కార్తీక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువులోగా బస్టాండ్ పనులను పూర్తి చేయాలి: కుడా వైస్ చైర్మన్,బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### వరంగల్ బస్టాండ్ నిర్మిత పనుల పరిశీలన...

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

నిర్దిష్ట గడువు లోగా బస్టాండ్ పనులను పూర్తి చేయాలని కుడా వైస్ చైర్మన్ /బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను



ఆదేశించారు. శుక్రవారం వరంగల్ బస్టాండ్ నిర్మిత పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫౌండేషన్ టు సెల్లార్ పనులతో పాటు ఎర్త్ వర్క్ ఎక్సవేషన్ పనులు కొనసాగుతున్నాయని నిర్మాణానికి సూచించిన గడువు లోగా పనులను పూర్తి.చేయాలని ఈ సందర్భం గా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే

### ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతి పై సమీక్ష

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్ లతో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి కమిషనర్ హాజరై



సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ టి పి ఎస్ ల వారీగా ఇప్పటి వరకూ పూర్తి చేసిన దరఖాస్తుల పురోగతిని అడిగి తెలుసుకొని నిర్వహణ తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. కొత్తగా నియమకమైన 30 మంది జూనియర్ అసిస్టెంట్ లను ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన కోసం టి పి ఎస్ కు ఇద్దరిని కేటాయించడం జరిగిందని ప్రతి టి పి ఎస్ క్షేత్ర స్థాయి లో వారికి దరఖాస్తుల నమోదు పై యాప్ ద్వారా శిక్షణ ఇచ్చిన నేపథ్యం లో ప్రతి రోజూ టి పి ఎస్ ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ ప్రతి ఒక్కరు 20 దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని, రోజువారీ పురోగతిని ఏసీపీ లు పర్యవేక్షించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని అధికారులను సహకరించి సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ , ఏసీపీలు ఖలీల్, శ్రీనివాసరెడ్డి, రజిత ఏర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రేన్ ప్రమాద మరో వ్యక్తి మృతి

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*

గట్ల నర్సింగాపూర్ గ్రామంలో క్రేన్ ప్రమాద మరో వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానిక ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 20న భీమదేవరపల్లి మండలం ముస్తావాపూర్ గ్రామ శివారులోని ఏడు మేకల సంపత్ వ్యవసాయ బావి పూడిక తీస్తుండగా క్రేన్ ప్రమాదంలో గండికోట ఎల్లయ్య అక్కడికక్కడే మృతి చెందగా మరొక వ్యక్తి అయినా వేల్పుల వెంకటయ్య (55) తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు ఉదయం మృతి చెందాడు. మృతుడికి భార్య ఒక కూతురు ఇద్దరు కుమారులు ఉన్నారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## ఆర్టీసీ ఉద్యోగులకు పవర్ తరగతులు

### వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్ రావు

*ఫిబ్రవరి 21, ప్రభాతవార్త బాలసముద్రం :*

ఆర్టీసీలో అత్యున్నత ఫలితాలు సాధించుట కొరకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఆదేశాలతో ఆర్టీసీ ఉద్యోగులకు పవర్ శిక్షణా తరగతులు ప్రారంభించామని వరంగల్ 1 డిపో మేనేజర్ వంగల మోహన్రావు తెలిపారు. శుక్రవారం వరంగల్ వన్ డిపోలో ఏర్పాటుచేసిన శిక్షణ తరగతులలో వంగల మోహన్ రావు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానంగా ఉద్యోగుల ప్రయాణికుల సత్సంబంధాలు మరింత మెరుగుపరిచి ప్రయాణికులను ఆర్టీసీ వైపు తిప్పుకొనుటకు ఈ శిక్షణా తరగతుల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులు ప్రయాణికులతో మంచి సంబంధాలు ఏర్పరచుకొని మర్యాదగా ప్రవర్తిస్తూ ప్రయాణికులను మరింత గా ఆకట్టుకునే విధంగా ఈ క్లాసుల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా సంస్థ అభివృద్ధి చెందాలంటే సంస్థకు ప్రయాణికులు ముఖ్యమని, ప్రయాణికులే మన సంస్థకి ఆస్తులని, అట్టి ప్రయాణికులను ప్రైవేట్ వాహనాల్లో ఎక్కకుండా అధిక శాతం ఆర్టీసీ బస్సుల లోనే ప్రయాణించి మరింత ఆదరించే విధంగా డ్రైవర్ కండక్టర్లు మరింతగా కృషి చేయాలని అందుకే శిక్షణా తరగతులు ఇస్తున్నామని అన్నారు. అంతేకాక డ్రైవర్ కండక్టర్ లు లు వృత్తిలో వారి నియమ నిబంధనలను సక్రమంగా నిర్వహించే విధంగా ఈ శిక్షణా తరగతుల ఉద్దేశమని అన్నారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగుల అలవాట్లను, వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధను , మరియు కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు మెరుగుపరుచు కొనుట కొరకు సేఫ్టీ వార్డెన్ ద్వారా మరింత లోతుగా వెళ్లి ఎప్పటికప్పుడు ఉద్యోగుల ఆరోగ్యం పట్ల వారి అలవాట్ల పట్ల మంచి మార్గంలో పయనించే విధంగా సేఫ్టీ వార్డెన్ లు పనిచేస్తున్నారని అన్నారు. ఈ విధంగా వారికి పవర్ శిక్షణ తరగతులు ఇస్తున్నామని వరంగల్ వన్ డిపో మేనేజర్ వంగల మోహన్రావు తెలిపారు. ఆర్టీసీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ప్రతి ఒక్క ఉద్యోగి సంస్థ కోసం పాటుపడాలని వంగల మోహన్ రావు అన్నారు.



# మహిమాన్విత దివ్యక్షేత్రం.. కొడ్వటూరు సిద్దేశ్వరాలయం

### - బ్రహ్మోత్సవాలకు ముస్తాబు

### - హాజరుకానున్న అతిరథ మహారథులు

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*

అత్యంత మహిమాన్వితమైన బచ్చన్నపేట మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో సోమవారం నుంచి బ్రహ్మోత్స వాలు ప్రారంభం కానున్నాయి. ప్రతీయేటా నిర్వహించే బ్రహ్మోత్స వాలకు జిల్లా నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక పొరుగు జిల్లాలైన నల్లగొండ, కరీంనగర్, రంగారెడ్డి, హైద్రాబాద్ తదితర ప్రాంతాల నుండి భక్తులు వేలాదిగా తరలివస్తారు. ఈసారి జరిగే బ్రహ్మోత్స వాలకు హాజరయ్యే భక్తులసంఖ్య పెరిగే అవకాశాలున్నాయి. హాజరయ్యే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. భక్తుల కొంగుబంగారంగా కొలిచే శ్రీ స్వయంభూః సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్స వాలు అంగరంగవైభంగా జరుగనున్నాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఉత్స వాలను వీక్షించేందుకు భక్తులు పోటీపడుతారు. 24న ప్రారంభమయ్యే ఉత్స వాలు 27వ తేదీన ముగుస్తాయి. ప్రతీనిత్యం ఆలయంలో పూజాలతో పాటు సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, 27న అగ్నిగుండం కార్యక్రమం ఉంటుందని ఆలయ దేవస్థానం చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, ఇఓ. చిందం వంశీ తెలిపారు.

**-ఆలయ చరిత్ర..:**

పక్షులకిలకిలరావాలు, పచ్చని పైర్లు ఎటుచూసిన అహ్లాదకరమైన వాతావరణం నడుమ ఒకవైపు దివ్యక్షేత్రంగా, మరోవైపు పర్యాటక ప్రాంతంగా జనుల్ని విశే షంగా ఆకర్షిస్తుంది. సిద్ధులగుట్ట, బచ్చన్నపేట మండలం కొడవటూరు భక్తుల కొంగుబంగారంగా కీర్తించబడుతున్న సిద్ధేశ్వరఆలయం ఉంది. ఇక్కడే లింగాకా రములో సిద్ధులగుట్ట, నంది ఆకారంలో కొయిసగుట్టలున్నాయి, సిద్ధులు (అన్న పానీయాలు స్వీకరించక గాలిని మాత్రమే ఆహారంగా తీసుకునేవారు) మహిమచే మునులు (ప్రకృతి సిద్ధంగా లబించి కాయలు, కందములను ఆహారంగా తీసు కుంటూ జీవించేవారు) భక్తులు పూజించి తరించుటకు అవతరించిన సిద్దయో లింగమే ఈ సిద్ధేశ్వరస్వామియని అంటారు. నిష్టతో పూజలు నిర్వహించిన యెడల కోరికలు తీరుతాయనే విశ్వాసాన్ని భక్తులు వెలువరిస్తారు. గుట్టచుట్టు రెండు కిలోమీటర్ల దూరం వరకు పూర్వం శివాలయాలు ఉన్నట్లుగా ఆధారాలు కనబడుతాయి. గుట్టపైన కప్పుగుండం, సిద్దులు గుండ, పెద్ద గుండంతో పాటు బాలసిద్ధులు గుండం నుండి గర్భాలయం వరకు సిద్దెంకి, కొన్నె, కొలనుపాక సోమేశ్వరాలయం వరకు సొరంగమార్గాలున్నాయి. ఆలయానికి ఉత్తరం వైపు ముక్కంటీశ్వర ఆలయం ఉంది. దీనిలో కాకతీయు లు కళానైపుణ్యం ఉట్టిపడుతుంటుంది. గుడికి కిలోమీటర్ దూరంలో ల్యాచోట ఉంది. ఎటు చూసిన 13గజముల దూరం 256 ఒకే ఆకారంతో రాళ్ల వరుసగా కనబడుతాయి. దీనికి ఒకచరిత్ర ఉంది. మామిడి తోటలోని పండ్లు రోజు మా యమవడంతో కాపలాదారుడు కావలి ఉండగా ఆర్ధరాత్రి రుషులు, మునులు వచ్చి పండ్లను కోస్తుండగా ఎదురించాడని, దీంతో వారు ఆగ్రహించి శపించడం తో తోటతో పాటు కాపరి శిలలుగా మారిపోయారని చెబుతారు.

**- గుహలు సొరంగమార్గాలు..:**

బాలసిద్ధులు గుడి నుండి గర్భాలయం వరకు ఉన్న సొరంగమార్గం ద్వారానే రుషులు వెళ్లి పూజలు జరిపించేవారని ఇది గమనించిన దొంగలు సొరంగం నుండి వచ్చి విలువైన వస్తువులు, హుండీ దొంగిలించడంతో దానిని మూసివేశారు. అలాగే కొన్నె, సిద్దెంకి, కొలనుపాక సోమేశ్వరాలయం వరకు సొరంగమారాలున్నది నిజమా కాదా అని తేల్చుకోవడానికి గ్రామానికి చెందిన పలువురు సాహసంతో రెండు ఫర్లాంగుల వరకు వెళ్లగా అక్కడ రాతి తలుపులతో మూసి ఉండటంతో వాటిని తాకే సాహసం చేయక వెనుదిరిగి వచ్చినట్లు ప్రత్యక్షసాక్షులు చెబుతారు. అలాగే పెద్దగుండం సమీపంలో పూదోట ఉంది. అంతేగాక ఔషద వనమూళికలు పెద్ద ఎత్తున ఉన్నట్లు పెద్దల ద్వారా వెల్లడవుతుంది. గుట్ట క్రింద బావిలోని నీరు సేవిస్తే అనారోగ్యం బారిన పడరని, పసరికలువిశ్వసిస్తుంటారు. నైజాం నవాబు సైతం ప్రత్యేకించి ఈ బావి నీరు తెప్పించుకుని సేవించేవాడని పెద్దలు దెబుతున్నారు.

**- దినదినం పెరుగుతున్న సిద్ధయోగ లింగం..:**

మహిమాన్వితమైన సిద్ధయోగ లింగం దినదినం పెరుగుతుందని భక్తులు, అల య పూజారులు చెబుతున్నారు. మద సంవత్స రాల క్రితం లింగం చుట్టు కొల త 21 ఇంచులని ప్రస్తుతం 27 ఇంచులుగా చెబుతున్నారు. ఇందుకు లింగంపై అమర్చిన నాగ ప్రతిమను ఉదాహరణగా చూపుతున్నారు. అంతేగాక ఈ గుట్టపై అంజనేయస్వామి గుడి, బైరవ ఆలయాలు ఉన్నాయి. ప్రతి సంవత్స రం వైశాఖ మాసంలో మెరిమిడిపేరిట స్వామివారికి ఆరురోజుల పాటు ఉత్స వాలు జరుగు తగ్గుతాయని భక్తులు తాయి. పంచామృత సహస్ర రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, అగ్నిగుండాలు ని ర్వహించుట ఆలయ ప్రత్యేకతలు. ప్రస్తుతం ఈ ఆలయ మహిమలు పల్లెల తోపాటు పట్టణాలు, ఇతర రాష్ట్రాలకుపాకడంతో భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేస్తు న్నారు. ఆలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావడం ముదాహనం.

**- శివకళ్యాణంకు అతిరథ మహారథులకు ఆహ్వానం : చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి**

భక్తుల కొంగుబంగారంగా కొలిచే శ్రీ స్వయంభూసిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలు అంగరంగవైభంగా జరుగనున్నాయి అందులో శివకళ్యాణంకు అతిరథ మహరథులకు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణ మంత్రులను సైతం ఆహ్వానిస్తుట్లు వివరించారు.

**- భక్తులకోసం అన్ని ఏర్పాట్లు..: చిందం వంశీ**

స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల సంఖ్య ప్రతీ ఏటా పెరుగుతుండడంతో వారి కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఇఓ చిందం వంశీ అన్నారు. ఆయన మాట్లాడుతూ నాలుగురోజులపాటు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతుంటారని కోనేటిలో భక్తులు స్నానమాచరించేందుకు వీలుగా పరిశు భ్రమైన నీటినినిలువ ఉండే ఏర్పాట్లు చేశామని తెలిపారు. బ్రహ్మోత్స వాలు జరిగే ఆవరణలో విద్యుత్ దీపాలు, తడకల వందిళ్లు, పేయింటింగ్స్ పూర్తి చేయడం జరిగిందన్నారు. తాగునీటి, మూత్రశాలల కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నా మన్నారు.







## ప్రతిష్టాత్మకం సోమనాథుని మ్యూజియం

*పాలకుర్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తొలితెలుగు సాహిత్యకవి పాల్కురికి సోమనాథుని మ్యూజియంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని బంజారా హక్కుల పోరాట సమితి నేతలు వాపోయారు. శుక్రవారం వారు తాసిల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేసి విలేకరులతో మాట్లాడారు. కొందరు ఆకతాయిలు ఇతరత్రా కార్యక్రమాలతోపాటు మందుబాబులకు అడ్డా మారిందని సమితి (బీహెచ్‌పీఎస్) వ్యవస్థపాక అధ్యక్షులు బానోత్ మహేందర్ నాయక, కార్యవర్గ సభ్యుడు లకావత్ వెంకట్ నాయక్ తెలిపారు. మహా శివరాత్రి జాతర నేపథ్యంలో మ్యూజియంను వినియోగంలోకి తీసుకురావాలని వారు అధికారులను కోరారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు వస్తారని, భక్తులకు అందుబాటులో తేవాలని సూచించారు.



జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### - మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌కు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాబోయే గ్రామ పంచాయతీ/ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ప్రజాపరిషత్/గ్రామ పంచాయతీశాఖ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అధ్యక్షతన రాబోయే గ్రామ పంచాయితీ/ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా నామినేషన్లు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ విధులపై నోడల్ అధికారులు, స్టేజ్1 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్ లతో ముందస్తు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న గ్రామ పంచాయతీ/ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం మొదలుకొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ వరకు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో అన్ని రకాల ఫార్మ్‌లను జాగ్రత్తగా పూరించాలన్నారు. రాష్ట్రఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈఎన్నికల నిర్వహణలో అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. గ్రామ పంచాయతీ/ఎంపీటీసీ/జడ్పీటీసీ ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, సమయానుగుణంగా ప్రతి అధికారి పూర్తి నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఖచ్చితంగా అనుసరించాలన్నారు. ఈఎన్నికలు బ్యాలెట్ పత్రాల ద్వారా జరుగనున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు, పోలింగ్, కౌంటింగ్ వరకు ప్రతిదశలో అధికారులు అత్యంత జాగ్రత్తగా, పూర్తిస్థాయిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పోలింగ్, కౌంటింగ్ సమయంలో సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఎన్నికలకు ఒకరోజు ముందే ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు నిర్ణీత ప్రదేశానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ తనిఖీ, సీల్ వేయుట, తదితర ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. ఓటర్లు తమవెంట ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏదేని ఒక గుర్తింపు కార్డును తీసుకురావాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఓటరు వెంట తెచ్చుకున్న గుర్తింపు కార్డులోని చివరి నాలుగు అంకెలను సంబంధిత ఫార్మ్‌లో నమోదు చేయాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల నియమనిబంధనల గురించి స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే పొరపాట్లకు ఆస్కారం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం ద్వారా అందించిన కరదీపికను చదువుకొని, సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ఎటువంటి సందేహాలున్నా మండలాల వారీగా నియమించిన మాస్టర్ ట్రైనర్‌లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. సమయపాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామపత్రాలను తప్పనిసరిగా పరిశీలించాలని, ఎలాంటి ఆక్షేపణలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ బాధ్యతలను నిర్వర్తించాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 2543 పోలింగ్ కేంద్రాలు,



ఎంపీటీసీ/జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి మొత్తం పోలింగ్ కేంద్రాలు 783ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి స్టేజ్1 ఆర్‌ఓలు75మంది, ఏఆర్‌ఓలు150మంది.. స్టేజ్2 ఆర్‌ఓలు 75మంది, ఏఆర్‌ఓలు 150మంది.. జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్‌ఓలు 13మంది, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ఆర్‌ఓలు 55 ఏఆర్‌ఓలు 55గా ఎంపీడీవోలు, ఎంపీఓలు ఈ శిక్షణకు హాజరయ్యారు. అంతకుముందు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్లు ఎన్నికల విధుల నిర్వహణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జెడ్పీ సీఈఓ మాధురీ షా, డిప్యూటీ జెడ్పీ సీఈఓ సరిత, డిపిఓ స్వరూప, నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ లు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్‌లను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వరంగల్ రోడ్డులో స్కాలర్షిప్ ఫీజురియంబర్స్‌మెంట్‌లను విడేదల చేయాలని కోరుతూ నిరసన తెలిపారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే పెండింగ్‌లను చెల్లించాలని ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని చెప్పి ఇప్పటి వరకు కూడా వాటిని అమలు చేయకపోగా విడుదల చేయడం లేదని అన్నారు. విద్యార్థులపైన ఎందుకు ఇంత కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు. అదేవిధంగా విద్యార్థులపై చదువుల కోసం సర్టిఫికెట్లు అడిగితే ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం డబ్బులు కడతేనే మేము సర్టిఫికెట్లు ఇస్తాం అని విద్యార్థులను చాలా ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి ఉందని కాబట్టి తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మోహన్, చందు రాజుకుమార్, ఆకాష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా రవాణా చేస్తే చర్యలు తప్పవు

నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

నాటుసార, నిషేదిత పదార్థాలు రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి తెలిపారు. నాటు సారా నిర్మూలనకై విస్తృత



తనిఖీల్లో భాగంగా శుక్రవారం రాత్రి నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ శివారులో వాహన తనిఖీలను నిర్వహించగా పర్షనాయక్‌తండాకు చెందిన స్రామాట్ అనే వ్యక్తి తన స్కూటిపై 20 లీటర్ల నాటు సారాను తరలిస్తు పట్టుబడగా కేసు నమోదు చేసి ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఈ దాడులలో ఎక్సైజ్ సిఐ నరేష్‌రెడ్డి, ఎస్ఐ శార్వాణి, కానిస్టేబుల్స్ సురేందర్, నాగరాజు, హైమద్, పాల్గొన్నారు.

## కర్టసి డే శుభాకాంక్షలు తెలిపిన నర్సంపేట డిపో మేనేజర్

నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

కర్టసి డే(మర్యాదపూర్వకమైన) రోజు సందర్భంగా నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మీ ప్రయాణికులకు పుష్పాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డిపో యందు గేట్ మీటింగ్ కార్యక్రమంలో ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా బస్సులో ప్రయాణికుల పట్ల మర్యాదగా ఉంటూ చిరునవ్వుతో పలకరించే విధంగా డ్యూటీ చేయాలనీ కోరారు. బస్సులో ప్రయాణికులకుడ ఇపో సిబ్బంది తేజస్విని, ఉమాదేవి, రాంబాబు, నరేందర్‌తో కలిసి పుష్పగుచ్చాలు అందించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రపంచ ఆర్థిక సంక్షోభనికి పెట్టుబడిదారి వ్యవస్థే కారణం

### -యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ప్రపంచ ఆర్థిక సంక్షోభానికి పెట్టుబడిదారి వ్యవస్థే కారణమని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. రెడ్‌బుక్ డే సందర్భంగా ఓంకార్ భవన్‌లో డివిజన్ కార్యదర్శి ఎండి. రాజసాహెబ్ అద్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రవి మాట్లాడుతూ నేడు సామ్రాజ్య వాదం, పెట్టుబడిదారి విధానం పెద్ద సంక్షేభంలో కొట్టుమిట్లాడుతున్న తీరు



నేడు అమెరికా అనుసరిస్తున్న విధానం ద్వారా బట్టబయలు అవుతుందని, కార్పొరేట్ ఆర్థిక విధానాలు అనుసరించిన శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం ఏర్పడి నేడు అక్కడ వామపక్ష ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అనేక పెట్టుబడిదారి దేశాలు రుణగ్రస్త దేశాలుగా మారుతున్న తీరు, ఇండియాలో కూడా పైకి బిజెపి నరేంద్రమోదీ కనిపిస్తున్న వెనుకాల కార్పొరేట్ అధిపతులు శాసిస్తున్న తీరు 78 సంవత్సరాల కాలంలో ఎన్నడూ లేనంతగా ఇండియా అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని విధానం పరిశీలిస్తే కమ్యూనిస్టు ప్రణాళికలో చెప్పినట్లు ప్రపంచంలో పెట్టుబడి దారీ వ్యవస్థ అంతిమ దశలో ఉన్నదని సోషలిస్టు విప్లవ వ్యవస్థే అని చరిత్ర రుజువు కనిపిస్తుందన్నారు. చీటికి మాటికి రంకెలు వేసే అమెరికా ద్వంద్వ విధానాలు ప్రపంచ మానవాళి మనుగడకు పెను ముప్పు అని అమెరికా నుంచి భారతీయ విద్యార్థులను పాశవికంగా బేడీలు వేసి తరళిస్తున్న మోదీ అమెరికా వెళ్లి వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దూకుడు తగ్గక పోవడం భారత దేశ ఆత్మగౌరవం, స్వావలంభనకు పెద్ద దెబ్బ కార్పొరేట్‌లకు గులాం గిరి చేస్తున్న భారత పాలకులు చేతగాని విధానం స్పష్టం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగాల రాగసుధ, నాగెల్లి కొమురయ్య, మండల కార్యదర్శులు సింగతి మల్లికార్జున్, కలకోట్ల యాదగిరి, గాజుల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళను దర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దంపతులు

నర్సంపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దంపతులు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్య స్నానాలను ఆచరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ మహాకుంభమేళాలో పాల్గొన్ని పుణ్యస్నానాలు ఆదచరించడంతో తన జీవితం ధన్యమైందని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ ఘట్టం చారిత్రాత్మక క్షణం అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు నర్సంపేట నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, స్వామివారి ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించి పుణ్యస్నానం ఆచరించారు.



## మృతురాలి కుటుంబానికి మెపా ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన ల్యాగల సుమలత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శుక్రవారం మృతురాలి కుటుంబాన్ని మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతురాలి కుటుంబానికి 11వేలు మెపా ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి, వరంగల్ జిల్లా అధ్యక్షులు బాల్నె రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, మెపా ప్రధాన కార్యదర్శి జెట్టబోయిన రాజేందర్, సంకెల్ల స్వామి, సరోజిని దేవి, సతీష్, సాంబయ్య, స్వామి, బండి కుమారస్వామి, ఎల్లయ్య, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

దుగ్గొండి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చేస్తామని ప్రాథమిక వైద్యాధికారి రాకేష్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం అసంక్రమిత వ్యాదులపై ప్రత్యేక శిబిరం(ఎస్‌సిడి) నిర్వహించారు. ముందుగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రాభోయే వేసవికాలంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. బయటికి వెళ్లే ముందు తలకు తలపాగా చుట్టుకొని వెళ్లాలన్నారు. చల్లటి పానియాలు తాగవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఏఎన్ఎం సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశా కార్యకర్తలు సరళ, తదితరులు పాల్గొన్నారు

## హామీలు నెరవేర్చాలంటూ పోస్ట్ కార్డు ఉద్యమం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ తెలంగాణ ఉద్యమకారులు పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస ఆదేశాల మేరకు చెన్నారావుపేట మండలం అధ్యక్షుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్థానిక తపాల కార్యాలయం వద్ద పోస్ట్ కార్డులు పంపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారులు సంక్షేమ బోర్డు ఏర్పాటు, 250 గజాల ఇంఇ స్థలం, నెలకి 25వేల పెన్షన్ వెనువెంటనే ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, డివిజన్ ఉపాధ్యక్షులు సింగారపు సునీల్‌కుమార్, మండల అధ్యక్షుడు ఉప్పునూతుల లింగమూర్తి, ఉపాధ్యక్షుడు ఉద్దులా సాంబయ్య, ప్రధాన కార్యదర్శి మేడిద లక్ష్మణ్, సహాయ కార్యదర్శి శీలం రాజు, నూకల ముత్తయ్య, పరకాల కొమురయ్య, బూర్గు సారయ్య, కాటి రాంబాబు, పాలకుర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య ఉందా ? ఈ నెంబర్ కు ఫోన్ చేయండి..

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:*

త్రాగునీరు రాకపోయినా, పైప్ లీకేజీ ఉన్న ఫోన్ చేయడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అయినా మంచినీటి సమస్య తలెత్తి అధికారులు నిర్లక్ష్యం వహించినా, అధికారులకు తెలియక నీళ్లు రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744-241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే




పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్‌ను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితే స్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. మీ ఫిర్యాదు రాష్ట్ర కార్యాలయంలో రికార్డ్ అవుతుందని తర్వాత అక్కడి అధికారులు ఆ సమస్యను సంబంధిత జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారికి తెలుపుతారు. ఆ అధికారి సంబంధిత అధికారిని క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కారానికి కృషిచేస్తారు అని అన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఆ విషయాన్ని జిల్లా అధికారి తిరిగి రాష్ట్ర కార్యాలయానికి తెలుపుతారు. టోల్ ఫ్రీ నంబర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా? అని ధ్రువీకరించుకుంటారు అని కలెక్టర్ తెలిపారు.

# దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత కేంద్రాలు తోడ్పాటును ఇస్తున్నాయి..

**- కొత్తగూడెం, పాల్వంచలోని భవిత కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

*కొత్తగూడెం, ఫిబ్రవరి 21 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లానందు కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివరించారు. భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్భంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఐటీఐ చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ... ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్‌కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా



ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# రెక్కల రామక్క దేవుణ్ణి దర్శించుకున్న జిల్లా ఎస్పీ

*ఆళ్లపల్లి ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*

మండల కేంద్రంలో కొమరం వారి విలువెల్పుఅయిన రెక్కల రామక్క దేవుని జాతర ఈనెల 18 నుండి ప్రారంభమైన జాతరకు కొమరం వారి వంశీయులు ఇల్లందు శాసనసభ్యులు కొమరం కనకయ్య భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని దేవుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అంగరంగ వైభవంగా జరిగినరెక్కల రామక్క జాతరకు శుక్రవారం జిల్లాఎస్పీ రోహిత్ ఇల్లందు డిఎస్పి చంద్రబా భాను టేకులపల్లి సిఐ సురేష్ స్థానిక ఎస్సై రతీష్ పోలీస్ సిబ్బందితో రెక్కలరామక్క దేవుణ్ణి దర్శించుకొన్నారు. ఎస్పి రోహిత్ కొమరం వారి వంశీయులతో రెక్కల రామక్క దెవుణ్ణి చరిత్రను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆనాటి కాలం నుండి ఆదివాసులు గిరిజన సంప్రదాయ పద్ధతిలో ఈ రెక్కల రామక్క దేవుణ్ణి జాతలు



పండగలు చేసుకుంటూ ఇప్పుడున్న తరుణంలో ఉన్నవారు. మహాసముద్రం లాగా పెద్ద ఎత్తున దేవుని జాతర జరిగే విధంగా చూడాలని ఈ రెక్కల రామక్క చరిత్రను మనతోనే కాకుండా మన భావి తరాలకు పిల్లలకు మన కుటుంబాలకు తెలియజేసి సాంప్రదాయ పద్ధతిలో ఇలాంటి దేవుని జాతర కార్యక్రమాలు జరుపుకుంటూ ముందుకు వెళ్లే విధంగా చూడాలని ముందు ముందు ప్రభుత్వమే ఇలాంటి ఆనాటీకాలం నుండి ఉండే దేవదాయాల జాతరలను గుర్తించి ప్రభుత్వాలు పాలకులు ప్రభుత్వ ఆధీనంలోనే తీసుకొని జాతరలను హిందూ ధర్మం ప్రకారం వచ్చే పండుగలను జరిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతు కొమరం వెంకన్న కొమరం సత్యనారాయణ కొమరం రాంబాబు మాజీ ఎంపీటీసీ హనుమంతు, కొమరం రామ్మూర్తి కొమరం వారి వంశీయులు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

# కోటగుళ్ళు శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ ఎస్పీలకు ఆహ్వానం

*గణపురం ఫిబ్రవరి 21 ప్రభాత వార్త*



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు లో ఈనెల 26 నుండి 28 వరకు నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ కు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ను క్యాంపు కార్యాలయంలో భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు, భూపాలపల్లి చిట్యాల సీఐ లు దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్, దగ్గు మల్లేష్ లను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని శాలువాలతో సత్కరించి ఆలయ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు ఆలయ పోషకులు డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ కొటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ బాధితున్ని హాస్పిటల్కు చేర్పిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:*



మానవత్వం చాటుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి జాతీయ రహదారిపై ఉదయం 7:05 గంటల ప్రాంతంలో మంజూరునగర్ మైసమ్మ దేవాలయం వద్ద ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదం జరిగింది భూపాలపల్లికి వెళ్తున్న ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రమాదాన్ని గమనించి, తన వాహనం నుండి దిగి, గాయపడ్డ వ్యక్తి గురించి ఆరా తీసి ఎమ్మెల్యే.108 అంబులెన్స్ కు ఫోన్ చేసి, క్షతగాత్రుడికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్ కు సూచించిన ఎమ్మెల్యే ఆపదలో ఎమ్మెల్యే చూపిన చొరవకు అక్కడున్న స్థానికులు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు

*చిట్యాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*

మండలం నైన్ పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ లు, శ్రీరామ్ రఘుపతి ప్రధానోపాధ్యాయులు ఎం. సుధాకర్ , ఎంఈఓ రఘుపతి ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కోడెపాక రఘుపతి మాట్లాడుతూ మాతృభాష భాష గొప్పతనం, ప్రాముఖ్యతను గురించి వివరించారు . కార్యక్రమ నిర్వాహకులు తెలుగు ఉపాధ్యాయులు గట్టు రఘు శంకర్, మోనిక లు మాతృభాష గొప్పతనం గురించి పిల్లల చేత నృత్యం రూపంలోనూ, పాటల రూపంలో , పద్యాలతో విద్యార్థులలో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రణీత, స్వాతి ,విజయశాంతి, పల్లవి, ప్రవీణ్ కుమార్, సుజాత ,రమేష్, రాజయ్య, ప్రసాద్, నాగరాజు, ఓదేలు, రాజమోళి, నీలిమ రెడ్డి, సదయ్య, సిఆర్పి తిరుపతి పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

*మహబూబాబాద్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*
వరంగల్-నల్గొండ-ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సుల తరలింపు, పోస్టల్ బ్యాలెట్, వెబ్‌క్యాస్టింగ్, పోలీస్ బందోబస్తు, నిఘాబృందాల పనితీరు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్‌లకు కీలక సూచనలు చేశారు. వీడియో సమావేశం అనంతరం కలెక్టర్



అద్వైత్‌కుమార్‌సింగ్ మాట్లాడుతూ ఈసి మార్గదర్శకాల ప్రకారం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

## యుద్ధభేరీ పోస్టర్ ఆవిష్కరణ

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*



పాత పెన్షన్‌ను అమలుపరుచాలని మార్చి 2న హైద్రాబాద్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించే యుద్ధభేరిని విజయవంతం చేయాలని టిఎస్ సిపిఎస్సియు రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె ముబీన్ అహ్మద్ కోరారు. శుక్రవారం సంబందిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాపంగా మారిన సిపిఎస్ నుండి ఉద్యోగులకు విముక్తి కల్పించాలన్నారు. ప్రభుత్వాల మొండివైఖరి మానివేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుచాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామి మేరకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. మున్సిపల్‌శాఖలో పదవివిరమణ పొందిన ఉద్యోగస్తులకు ఇప్పటి వరకు ఏ విధమైన పెన్షన్ రాకపోవడం శోచనీయం అన్నారు. పాత పెన్షన్ పునరుద్దరణ కోరకు చేపట్టి యుద్ధభేరి కార్యక్రమానికి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రఫిక్, రవీందర్, మున్సిపల్ జెఎసి నాయకులు సింగ రమేష్, రవీందర్‌నాయక్, కిషోర్, శ్రీదేవి, శ్రీనివాస్, రూప, ప్రియాంక, భరత్, రమేష్, మమ్మూటి సుధాకర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం

*కురవి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*



అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని సుదనపల్లి ఎంపి యుపిఎస్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న మాట్లాడుతూ బంగ్లాదేశ్ యూనివర్సిటీలో జరిగిన భాషా ఉద్యమం, అక్కడ జరిగిన పరిణామాలు, విద్యార్థులు చనిపోవడంతో ఆ రోజును యూనిస్కో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా జరుపుకోవాలని సూచించిందన్నారు. 1999ఫిబ్రవరి 21 నుండి ప్రపంచ దేశాలు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నా యన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఉపాద్యాయ బృందం చిన్నం ప్రదీప్‌కుమార్, ఎం.డి అంజద్‌పాషా, సారంగం, సరోజ, శుభ, ప్రగతి, బాలరాజు, పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

*కురవి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*
రాబోయే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్థు ప్రణాళికలు చేపట్టాలని జెడ్పి సీఈవో పురుషోత్తం అన్నారు. శుక్రవారం స్థానిక రైతువేధికలో ఎంపిడివో కోట వీరబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ వేసవి దృష్ట్యా నీటి సమస్య లేకుండా పంపు ఆపరేటర్లకు, పంచాయతీ కార్యదర్శులకు, మండల అధికారులకు సూచనలు చేశారు. ఏ ఒక్కరు నీటి సమస్యతో బాధపడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎంపివో గౌస్, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు రామునాయక్, ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్, కోశాధికారి రాజు, పంచాయతీ కార్యదర్శులు, పంపు ఆపరేటర్లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

*కురవి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*



గ్రామపంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల కమిటీ అధ్యక్షులు రామునాయక్ కోరారు. ఈ మేరకు సంబందిత వినతిపత్రాన్ని ఎంపిడివోకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత సంవత్సరం స్పెసల్ ఆఫీసర్‌ల పాలన ప్రారంభమైనప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులమే అన్ని రకాల పనులు చేయిస్తున్నామన్నారు. గత ఫిబ్రవరిలో నిర్వహించిన స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో డబ్బులు పెట్టి పనులు చేయించామని ఇప్పటి వరకు వాటికి సంబందించి ఎటువంటి నిధులు విడుదల కాలేదన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనంలో చేసిన పనులకు, వేసవి కాలంలో మంచినీటి కొరకు గ్రామాల్లో చేసిన పైప్‌లైన్ లీకేజిలు, మోటార్ల రిపేర్లు, కొనుగోలుకు సంబందించి ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా విడుదల కాలేదన్నారు. గత 18నెలలుగా గ్రామపంచాయతీలకు కేంద్ర, రాష్ట్ర గ్రాంట్లు విడుదల కావడంలేదని, దీంతో సమస్త పంచాయతీ కార్యదర్శులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గ్రామాల్లోని కార్యదర్శులకు ఒక్కొక్కరికి రూ.2లక్షల నుండి 4లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కార్యదర్శులు ఎదురుచూస్తున్నారన్నారు. ఈ సమస్యలను పరిష్కరించుటకు గ్రామపంచాయతీలకు వెంటనే నిధులను విడుదల చేయాలని కోరారు. నిధులు విడుదల చేయని యెడల రాబోయే వేసవిలో ఏర్పడే సమస్యలను తాము పరిష్కరించలేమన్నారు. ఈ కార్యక్రమలో మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రక్తహీనతపై అవగాహన కల్పించాలి

**-డియంహెచ్‌వో మురళిధర్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*



అయోడిన్ లోపం, రక్తహీనతపై క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కల్పించాలని జిల్లా వైద్యాదికారి డాక్టర్ మురళిధర్ తెలిపారు. శుక్రవారం ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఐటిసి వారి సహకారంతో నిర్వహిస్తున్న స్మార్ట్ ఆశీర్వాద్ రెండురోజుల శిక్షణ కార్యక్రమం లయన్స్‌క్లబ్ ప్రాంగాణంలో జరుగగా డియంహెచ్‌వో, ఐజిడి డాక్టర్ దయాకర్‌లు మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల వచ్చే రుగ్మతలను వివరిస్తూ పాటించాల్సిన జాగ్రత్తలను శిక్షణా తరగతుల్లో క్షున్నంగా తెలుసుకొని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎదిగే పిల్లలు, చిన్నారుల విషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి డియంహెచ్‌వో సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ ప్రభాకర్, జలగం కవిత, రామకృష్ణ, క్రాంతికుమార్, సునిత, సరస్వతి, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## డ్రైఫ్రూట్స్ కిరాణ షాపులో దొంగతనం

*మహబూబాబాద్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*
డ్రైఫ్రూట్స్ కిరాణ షాపులో గుర్తుతెలియని దుండగులు చోరికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం మహబూబాబాద్ పట్టణంలో చోటుచేసుకుంది. బాధితులు కొండ్లె శ్రీనివాస్ కథనం ప్రకారం పట్టణంలో శ్రీసాయి బాలాజి డ్రైఫ్రూట్స్ కిరాణ దుకాణం నిర్వహిస్తున్నామని గురువారం సాయంత్రం యదావిదిగా దుకాణ కార్యకలాపాలు ముగించుకొని రాత్రి షాప్‌కు తాళం వేసి ఇంటికి వెళ్లడం జరిగిందన్నారు. శుక్రవారం ఉదయం షాప్ తెరువగా షాప్ వెనుక భాగం తలుపులు పగులగొట్టి ఉండడంతో దొంగలు పడ్డారని గమనించామని షాపులో రూ.60వేల విలువైన సుగంధ ద్రవ్యాలు, డ్రైఫ్రూట్స్, సిసి కెమెరా, హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసినట్లు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు క్లూస్‌టీంను పంప్పించి ఆధారాలు సేకరించారన్నారు.

## ఉమ్మడి మండలాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

*ఇనుగుర్తి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*



ఇనుగుర్తి మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ శుక్రవారం సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక పరీక్ష ల్యాబ్‌ను పరిశీలించారు. రోగులకు ఎలంటి ఇబ్బందులు కలుగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలని ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో తహాశీల్దార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

## మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

*కురవి,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*



మిర్చి పంటకు క్వింటాల్‌కు రూ.25వేల గిట్టుబాటు ధర చెల్లించాలని, మిర్చిని వ్యాపార పంటగా కాకుండా ఆహార పంటగా గుర్తించి మిర్చి బోర్డును ఏర్పాటు చేసి ధరల స్థిరీకరణ చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సంబందిత వినతిపత్రాన్ని తహాశీల్దారు కార్యాలయ అధికారి గణేష్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 8వేల ఎకరాల్లో మిర్చి పంటను రైతులు పండించారని మిర్చి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం కేవలం 11 నుండి 13వేల వరకు మాత్రమే ధర పలుకుతుందని తక్షణమే మిర్చికి క్వింటాల్‌కు రూ.25వేల చొప్పున కొనుగోలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవడం కోసం మిర్చి పంటకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్, కడియం సత్యం, రాయల మనోహర్, పొతుగంటి మల్లయ్య, మాలోతు కిషన్, కట్ల కృష్ణయ్య, గంధసిరి శ్రీనివాస్, తిరుపతి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మెయిన్ రోడ్ వద్ద ధాన్యం ట్రాక్టర్ పల్టీ

**-డ్రైవర్‌కు తీవ్ర గాయాలు.. పరిస్థితి విషమం**

*బయ్యారం,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*
మండలంలోని ఇల్లందు - మహబూబాబాద్ ప్రధాన రహదారిపై పాకాలేరు బ్రిడ్జి సమీపంలో శుక్రవారం బయ్యారం నుండి మహబూబాబాద్‌కు ధాన్యం లోడుతో వెళ్తున్న అల్లిగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఇంజన్ టైరు పేలిపోవడంతో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పల్టీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ నవీన్‌కు తీవ్ర గాయాలైయ్యాయి. స్తానికుల సమాచారంతో 108వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు అంబులెన్స్ డ్రైవర్ రాంబాబు, ఈఎంటి నరేష్ తెలిపారు.

## పింగిలి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించండి

### -మండల ఎమ్మెల్సీ కోఆర్డినేటర్ రామారావు

*బయ్యారం,ఫిబ్రవరి21,ప్రభాతవార్త:*



ఉమ్మడి వరంగల్-ఖమ్మం,నల్గొండ నియోజకవర్గ ఉపాద్యాయ, అద్యాపక సంఘాలు బలపర్చిన పీఆర్టియు ఎమ్మెల్సీ అభ్యర్ధి పింగిలి శ్రీపాల్‌రెడ్డిని గెలిపిస్తే ఆరు హామిల అమలుకై కృషిచేస్తామని మండల కోఆర్డినేటర్ రామారావు అన్నారు. ప్రధానంగా సిపిఎస్ రద్దు చేయించడం, 2003డిఎస్సి ఉపాద్యాయులకు కేంద్రప్రభుత్వం ఇచ్చిన మెమో 57/457/5ప్రకారం పాత పెన్షన్ అమలు పరుచుట, ఉపాద్యాయ అద్యాపకులకు, కాంట్రాక్ట్ టీచర్లకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఈఎచ్‌హెస్ వర్తింపజేయిస్తామన్నారు. కేజీబీవితో పాటు ఆశ్రమ, ట్రైబల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులందరికి పే స్కేల్, రెగ్యులరైజేషన్‌కు కృషిచేస్తామన్నారు. జీవో 67ను పునరుద్దరించి ప్యానల్ సీనియారిటి లిస్టుతో ఉపాద్యాయులకు క్వార్టర్లీ ప్రమోషన్‌లు ఇప్పిస్తామన్నారు. మంచి ఫిట్‌మెంట్‌తో పిఆర్సి సాదిస్తామని, మోడల్, గురుకుల, ఎయిడెడ్ పాఠశాలల ఉపాద్యాయులకు 010పద్దు ద్వారా వేతనాలు ఇప్పిస్తామని బయ్యారం మండల ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ గుగులోతు రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిస్తే చర్యలు

### వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్

*నరసింహుల పేట,ప్రభాతవార్త*

మండలంలోని సంబంధిత డీలర్లు యూరియా కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్కు తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కొంతమంది షాపు నిర్వాహకులు యూరియా కావాలని వస్తే సంబంధిత పురుగుమందులు తీసుకుంటానే యూరియా ఇస్తానని మాట్లాడుతున్నారని ఎవరైనా యూరియా కోసం వచ్చిన రైతులకు ఇబ్బంది పెడితే సంబంధిత డీలర్ల పై జిల్లా అధికారులకు నివేదిక పంపించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## జర్నలిస్టులకు ఆకాశమే హద్దు

### - సమాజాన్ని మేల్కొల్పేది జర్నలిస్టులు

### -కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*

కేయూలోని ఎస్‌డిఎల్‌సిఇ జర్నలిజం విభాగంలో జరిగిన ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమంలో కేయూ రిజిస్టార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ జర్నలిస్టులకు ఆకాశమే హద్దు అని, లిమిట్స్ ఉండవని, సమాజాన్ని మేల్కొల్పేది జర్నలిస్టులు మాత్రమే అన్నారు. జర్నలిజం విద్యార్థులకు లీడర్షిప్ క్వాలిటీస్ ఉంటాయని సమస్యల మీద ఎప్పటికప్పుడు ముందుంటారని, ఆ సమస్యల పరిష్కారానికి పాటుపడతారన్నారు. జర్నలిజం విభాగంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని, అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానన్నారు. కేయూ జర్నలిజం విభాగాధిపతి డా. సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కేయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు రెగ్యులర్‌గా క్లాసులకు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఎస్‌సిడిఓఈ డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్ మాట్లాడుతూ అన్నికోర్సుల కంటే జర్నలిజంకోర్స్ ముఖ్యమైనదని, దీనిద్వారా ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్‌సి డైరెక్టర్ ఐలయ్య, కాకతీయ విశ్వవిద్యాలయం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమత, జర్నలిజం విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ సుధాకర్, వెంకటేశ్వర్లు, డాక్టర్ మోటె చిరంజీవితో పాటు మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అందరికి అందుబాటులో పరిశోధన వనరులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*



వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ ద్వార అందరికి అందుబాటులో పరిశోధన వనరులు" అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయ మెంబెర్ ఇంచార్జ్, ఆచార్య సి.జే.శ్రీలత అధ్యక్షత సెనెట్‌హాల్ లో శుక్రవారం"వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ " అంశంపై నిర్వహించిన ఒకరోజు జాతీయ సదస్సు ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా రిజిస్ట్రార్ రామచంద్రం పాల్గొని విద్యార్థులు, పరిశోధకులు, లైబ్రరీ విభాగ బోధనా, బోధనేతర ఉద్యోగులు, ఇతరులను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్థిక పరమైన, వ్యవస్థా పరమైన, సమయ పరమైన, విశ్లేషణ పరమైన, పరిశోదన అడ్డంకులు తొలగి, పరిశోధనలుకు, విజ్ఞాన సముపార్జునకు దోహద పడుతుందన్నారు. తక్కువ శ్రమ, ఖర్చుతో పరిశోధకులకు సెకండరీడేటా లభ్యత ఉంటుందన్నారు. ఇంటర్ డిసిప్లినే పరిశోధన పెరుగుతుందన్నారు. భారతప్రభుత్వ ప్రజాస్వామ్య నిర్ణయం విద్య, వైజ్ఞానిక, పరిశోధనలలో హర్షించదగ్గది అన్నారు. నాణ్యమైన పరిశోధన పెరుగుతుందన్నారు. బెంగళూర్ ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్ సంచాలకులు ఆచార్య దేవిక పి.మడాలి తనకీలక ఉపన్యాసంలో మాట్లాడుతూ గతంలో చాలవిలువైన జర్నల్స్‌కొద్ది మంది పరిశోధకులకు మాత్రమే అందుబాటులో ఉండేవి అన్నారు."వన్ నేషన్ వన్ సబ్ స్క్రిప్షన్ పెరిగింది అన్నారు. ఈ-రీసోర్క్ పెరిగిన నైపధ్యంలో దీని ఆవశ్యకత పెరిగింది అన్నారు, పరిశోధనలు కొత్త పుంతలు తొక్కుతాయి అన్నారు, 2024 నుంచి అందుబాటులోనికి వచ్చిన ఇంకా పరిశోధకులకు చేరాలని, భారతదేశంలోని అన్ని వ్యక్తిగత విభాగాలకు చెందినా ప్రముఖ ప్రచురుణ కర్తల నుంచి ఈ పరిశోధన జర్నల్స్ కు ప్రాధాన్యత అందించడం, దార్శనికత దీని ముఖ్య ఉద్దేశంఅన్నారు. 2047 భారతదేశం అత్మనిర్భార్, వికిసిత భారత దిశగా అడుగులు వేస్తుందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ డీన్‌లు ఆచార్య టి.మనోహర్, ఆచార్య జి.హనుమంతు, ఆచార్య పి.అమరావేణి, ఆచార్య జి.సమ్మయ్య, ఆచార్య ఎం.శ్రీనివాస్ మాట్లాడారు. కన్వీనర్ డాక్టర్ఎస్.సుజాత స్వాగతం పలుకగా, లైబ్రరీ అసిస్టెంట్ తేజావత్ జావేర్ వందన సమర్పణ గావించారు. సెమినార్ కన్వీనర్ డా.బి రాధిక రాణి, ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య జి.షమిత, పి.నిర్మల, ఇసాక్, ప్రభాకర్, వెంకటనర్సయ్య, నర్సయ్య, సుమలత, అశోక, పి.శ్రీనివాస్, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

*సంగెం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*



సంగెం మండల కేంద్రంలో గల అత్యంత మహిమాన్విత గల గంగభవాణిలో నుండి స్వయంగా లింగరూపంలో పుట్టుకచ్చిన నాటి పరమేశ్వరుడు నేటి సంగమేశ్వ రుడిగా పూజలందు కుంటున్న సంగమేశ్వర శివాలయంలో ఈ నెల 26న జరుగు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 27 వరకు జరుగు బ్రహ్మోత్సవాల గోడపత్రికను దేవస్థాన కమిటీ చైర్మన్ కందకట్ల నరహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ నరహరి మాట్లాడుతూ సంగమేశ్వర దేవాలయంలో జరుగు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నాలుగు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామని మహా శివరాత్రి రోజున అదేరాత్రి 1.15 నిమిషాలకు శివపరమేశ్వరుల కళ్యాణమహోత్సవం వేదబ్రహ్మణోత్తముల మధ్య నిర్వహించబడుతుందని ఈ కళ్యాణ మహోత్సనికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తిలకించి శివపార్వతుల ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ రోజు సాయంత్రం 8గంటలకు ఆలయ ఆవరణంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, సాయంకాలం జాగాహరణలు రాత్రి 8గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అందుకు మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని కోరారు. దేవాలయ ప్రధాన అర్చకులు అప్పె నాగార్జున శర్మ, ఆలయ కమిటి ప్రధాన కార్యదర్శి ఆగపాటి రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, మాజీ ఎంపిటిసి మెట్టుపల్లి మల్లయ్య, ఆలయ కమిటి ప్రధాన సభ్యులు అప్పాల కవిత, కోడూరి సదయ్యగౌడ్, మునుకుంట్ల మోహన్, మునుకుంట్ల కోటేశ్వర్, కక్కెర్ల శరత్, ఎం.శేఖర్, పులి సాంబయ్య, ఈ.మనోహర్, జీ.లవకుమార్, జీ.రాజు, నల్లతీగల రవి, జీ.ప్రశాంత్, ఎం.మొగిళి, జీ.మొగిళి, ఎన్.ఏలియా తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఎమ్మెల్సీగా సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపించాలి

*నెల్లికుదురు ఫిబ్రవరి 21*



సమస్యలపై పోరాడే వ్యక్తిగా పేరున్న సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వల్లపు వెంకటేశ్వర్లు కోరారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రం నెల్లికుదురు మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ విద్యాలయం,హై స్కూల్స్ ను శుక్రవారం ఆయన సందర్శించి ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులను అభ్యర్థించారు.అనంతరం మండల బిజెపి నాయకులు జిల్లా అధ్యక్ష బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా మండలానికి వచ్చిన వెంకటేశ్వర్లును శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్ యాదవ్,ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ నల్లని పాపారావు,చట్ల సంతోష్,ఎం.రామచంద్రు, పెరుమాండ్ల శివ సాయి గౌడ్,రమేష్,సురేష్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు వసతి గృహాల సందర్శన

*నెల్లికుదురు ఫిబ్రవరి 21:*



జిల్లా పాలనాధికారి అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు మండల అధికారులైన స్పెషలాఫీసర్ జినుగు మరియన్న,తహసిల్దార్ కోనిచింతల రాజు, ఎంపీడీవో బాలరాజు శుక్రవారం మండల కేంద్రంలోని వసతి గృహాలను సందర్శించారు. విద్యార్థిని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సంబంధిత బాధ్యులకు తెలిపారు.వసతి గృహాలలో పెరటి తోటల కూరగాయల పెంపకం (కిచెన్ గార్డెనింగ్) చేపట్టాలని కోరారు.ముఖ్యం గా టెన్త్ లో 100 ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ లో ధనియాలు,మెంతులు,గోంగూర విత్తనాలను సిబ్బందితో కలిసి విత్తారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సుమలత, ఉపేందర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం ప్రతిరోజు పోషకాహారం అందించాలి

*నర్సింహులపేట,ప్రభాతవార్త*

మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని తాసిల్దార్ చప్పిడి నాగరాజు మండల స్పెషల్ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను తనిఖీ నిర్వహించి భోజనాన్ని విద్యార్థి యొక్క విద్యా ప్రమాణాలను తెలుసుకొని అనంతరం వారు మాట్లాడుతూ ప్రతిరోజు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలని పదవ తరగతి విద్యార్థులు పరీక్ష సమయం ఆసన్నమైనందున శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభానికి సిద్ధమైన దేవుడి గుళ్లు

## ఈనెల 24న విగ్రహాల ప్రాణ ప్రతిష్ట

## లక్ష్మీతండాలో వీరభద్రస్వామి, భద్రకాళి ఆలయాలు

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

గడచిన దశాబ్దాల కాలంగా కేవలం చెట్ల నీడనే పూజలందుకున్న శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళీ దేవతలు కొలువుదీరేందుకు కొత్త దేవాలయాలు సిద్ధమయ్యాయి. ప్రాణ ప్రతిష్ట కొరకు దేవతల విగ్రహాలను కూడా సిద్ధం చేసి ఉంచారు. కేవలం మూడు కుటుంబాల ఆధ్వర్యంలో వారసత్వంగా మూడు దశాబ్దాలుగా ఈ దేవతలకు పూజలు నిర్వహిస్తున్నారు. దేవతలకు ఆలయాలు నిర్మించాలనే లక్ష్యంతో తమ స్వంత డబ్బుతో పాటు పలువురి నుండి విరాళాల రూపంలో సేకరించిన మొత్తంతో స్వామి వారికి, అమ్మవారికి వేరువేరుగా ఆలయాలు నిర్మించారు. వాటిని ప్రారంభించేందుకు



సర్వం సిద్ధం చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని దామరవంచ శివారులోని లక్ష్మీతండాలో గత అనేక సంవత్సరాలుగా వీరభద్రస్వామి, భద్రకాళి దేవతలకు ఆ తండాకు చెందిన వాంకుడోతు ప్రసాద్, వాంకుడోతు వెంకన్న, బానోతు మహేష్‌ల కుటుంబాలు వారసత్వంగా పూజలు నిర్వహిస్తూ ప్రతి యేట మహాశివరాత్రి వేడుకలను నిర్వహిస్తున్నారు. అయితే వారు కొలిచే దేవతలకు ఆలయాలు లేకపోవడంతో వాటిని నిర్మించాలనే సంకల్పానికి వచ్చారు. దీంతో ఆరు మాసాల నుండి ఆ ప్రక్రియ వైపు దృష్టి సారించారు. తమ స్వతం డబ్బు



కొంత, పలువురు దాతల నుండి విరాళాల రూపంలో సేకరించింది కొంత కలుపుకొని వీరభద్రస్వామికి, భద్రకాళిమాతకు వేరు వేరుగా గుళ్లను నిర్మించారు. ప్రత్యేకంగా దేవతల విగ్రహాలను కూడా సిద్ధం చేసారు. నూతనంగా నిర్మించిన ఈ ఆలయాల్లో తయారు చేయించి సిద్దంగా ఉంచిన దేవతల విగ్రహాలకు ఈనెల 24 ప్రాణ ప్రతిష్ట చేసేందుకు ముహూర్తం నిర్ణయించినట్లు నిర్వాహకులలో ఒకరైన వాంకుడోతు ప్రసాద్ తెలిపారు. ఈ వేడుకకు సంబంధించి ముద్రించిన కరపత్రాలను కూడా శుక్రవారం ఆవిష్కరించారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలకు భక్తులు పెద్దెత్తున తరలిరావాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో ఈ ముగ్గురితో పాటు కమిటీ సభ్యులు స్వామి, చందు, నంద, వీరన్న, సేవా, జక్కు, హరి, సురేష్, రాందాస్, ఉపేందర్, వెంకన్న, మోహన్, రమేష్, రవి పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలిగా రాధ

## వరసగా రెండవ సారి నియామకం

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా నూనావత్ రాధ మరోమారు ఎన్నికయ్యారు. గూడూరు మండలంలోని రాములుతండాకు చెందిన రాధ వరసగా రెండవ సారి ఈ పదవికి ఎన్నికయ్యారు. నూనావత్ రాధ కాంగ్రెస్‌పార్టీలో గత అనేక సంవత్సరాలుగా చురుకైన నాయకురాలిగా కొనసాగుతున్నారు. గతంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పార్టీలో పలు పదవుల్లో



కొనసాగారు. కాగా జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా ఆమోదం మేరకు రాష్ట్ర మహిళా కాం గ్రెస్ అధ్యక్షురాలు సునితారావు జిల్లా అధ్యక్షురాలిగా నూనావత్ రాధకు నియామక పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర, జాతీయ నాయకులకు, స్థానిక ఎమ్మెల్యే, ఎంపికి, పార్టీ బ్లాక్, మండల శాఖలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి సాయం

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ముత్యం వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ



సభ్యులను పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు నివాళులర్పించి కుటుంబ సభ్యులకు రూ. 5వేలు నగదు, బియ్యం సాయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు ముత్యం లక్ష్మీనారాయణలతో పాటు కర్రె యాకయ్య, నీలం రమేష్, కుమారస్వామి, శ్రీను, సుధాకర్, పురుషోత్తం, పోశాలు, శ్రీశైలం, సాయిలు, కొండయ్య, పాషా, అశోక్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో స్వయం పాలన

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లోనే కాకుండా స్వయం పరిపాలనా దినోత్సవ వేడుకలను ప్రాథమిక పాఠశాలలకు కూడా విస్తరిస్తున్నారు. చిన్న తరగతులకు చెందిన చిన్నారులుగా ఉన్న విద్యార్థులు ప్రత్యేక కట్టుబొట్టుతో




పంతుళ్ల అవతారాలెత్తడాన్ని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు చూసి మురిసిపోతున్నారు. మండలంలోని మచ్చర్ల శివారు బేతంచెర్ల గిరిజన సంక్షేమశాఖ ప్రాథమిక పాఠశాలలో కూడా శుక్రవారం స్వయంపరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆ ఆవాస ప్రాంతానికి చెందిన పిల్లలను పాఠశాలకు రప్పించేందుకు విద్యా సంవత్సరం ఆరంభం నుండి పలు ప్రయోగాలు చేస్తున్న పాఠశాల హెచ్‌ఎం ముయ్యబోయిన వెంకన్న స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు హెచ్‌ఎంగా, ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు కూడా అందజేసి ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రేగ సాంబయ్య పాల్గొన్నారు.

# ముగిసిన సారాలమ్మ జాతర

*గూడూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

మండలంలోని జగన్నాయకులగూడెం గ్రామంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సారాలమ్మతల్లి జాతర శుక్రవారం నాటితో ముగిసింది. జాతరలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున గుడిమెలుగుడు పండుగ నిర్వహించిన అనంతరం ఆరోజు ఉదయం నుండి సారాలమ్మతల్లి, పెద్దమ్మతల్లి, వేల్పుల దేవతలకు భక్తి ప్రపత్తుల మధ్య భక్తులు బోనాలు సమర్పించారు. దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. పసుపుకుంకుమలతో పూజలు నిర్వహించారు. జాతర ముగింపు సందర్భంగా సారాలమ్మతల్లిని యదావిధిగా గుట్టకు తరలించగా పగిడిద్దరాజు పడిగెను కొత్తగూడ మండలం పెగడపల్లికి శుక్రవారం సాయంత్రం సాగనంపారు. అనంతరం గ్రామంలో విందు వినోదాల సందడి కొనసాగింది. చివరి రోజు కార్యక్రమాలు జాతర నిర్వహణ కమిటి ప్రతినిధులు, పూజారుల ఆధ్వర్యంలో కొనసాగాయి.



# గూడూరు వార్త

# ఎస్ ఎస్ సి లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

*కొత్తగూడ, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త*

పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖాధికారి ఏ రవీందర్ రెడ్డి కోరారు. ఆయన శుక్రవారం గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాల ను



సందర్శించి పదో తరగతి విద్యార్థులు రాస్తున్న గ్రాండ్ టెస్టును పరిశీలించారు. టెస్టుకు ఒక్కరు కూడా మిస్ కాకుండా విద్యార్థులు అందరూ హాజరుకావడాన్ని ఆయన అభినందించారు. శాఖ పరంగా విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను సమకూరుస్తామని నూరు శాతం ఫలితాలకు కృషి చేయాలని, 10 జిపిఎ సాధించాలని ఆయన కోరారు. అనంతరం వసతి గృహాలను సందర్శించి వంట గదులను, స్టోర్ రూమ్ పరిశీలించారు. టాయిలెట్స్ డోర్స్ కొన్ని రిపేర్ చేయించాలని సూచించారు. పదో తరగతి సబ్జెక్టు టీచర్లతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతి పై సమీక్షించి పలు సూచనలు చేశారు. అయన వెంట గంగారం ఎంఈఓ రమాదేవి, హెచ్ఎం రవీందర్ రెడ్డి, వార్డెన్ భాగ్య ఉన్నారు.

# ఎస్టీ వర్గీకరణ కొరకు కమీషన్ నియమించాలి

*కేసముద్రం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త*

ఎస్టీ తెగల వర్గీకరణ కొరకు ప్రభుత్వం కమీషన్‌ను నియమించాలని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్లు డిమాండ్ చేసారు. మండలంలోని బేరువాడ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన తుడుందెబ్బ సమావేశంలో వారు మాట్లాడారు. ఆది వాసీల హక్కులు, చట్టాలను సక్రమంగా అమలు చేయాలని జిఓనం.3 స్థానంలో కొత్త జిఓ జారీ చేసి ఏజెన్సీలో నూరు శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు చట్టం చేయాలని కోరారు. ఆదివాసీ ప్రాంతాల్లో గిరిజనేతరులు యధేచ్ఛగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని ప్లాట్లు చేసి రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారపార్టీలో పని చేస్తున్న నాయకులు, కార్యకర్తలు గిరిజనేతరులకు బినామీలుగా మారి 1/70 చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ వారికి కొమ్ముకాస్తున్నారని, ఎల్‌టిఆర్ కేసులు పరిష్కారం కాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చట్టాలకు విరుద్దంగా గిరిజనేతరులు నిర్మించుకుంటున్న నూతన గృహాలకు ఇంటి నెంబర్లు ఇవ్వాలంటూ పంచాయతీ కార్యదర్శులపై ఒత్తిడి తెస్తున్నారని, అమాయక ఆదివాసీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈనెల 24న గూడూరులో నిర్వహిస్తున్న ఆదివాసీ మహిళా జిల్లా సదస్సుకు పెద్దెత్తున తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో సూర్నపాక వెంక టరత్నం, అల్లెం కృష్ణతో పాటు పలువురు తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ మండల కమిటీ ఎన్నిక....

తుడుందెబ్బ కేసముద్రం మండలశాఖ నూతన కార్యవర్గ ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఈసం శేఖర్, పూనెం వీరస్వామి, దారం శ్రావణ్, అల్లెం సురేష్, ప్రధాన కార్యదర్శిగా పూనెం రాజశేఖర్, కార్యదర్శులుగా సనప యాదగిరి, పూనెం సుధాకర్, పొనక సందీప్, ఈసాల నాగేశ్వర్‌రావు, వజ్జ కళ్యాణ్, జెజ్జరి మహేష్, పూనెం సతీష్, వజ్జ రాఘవులు, బంగారు సాంబయ్య, జెజ్జరి కృష్ణ, కోశాధికారిగా కల్తీ రాజులను ఎన్నుకున్నట్లు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటించారు.



# రబీ పంటకు అవసరమైన నీటి సరఫరా కోసం చర్యలు తీసుకోవాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

రబీ పంటకు అవసరమైన నీటి సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల అధికారులతో రబీలో సాగునీటి సౌకర్యంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ పంటకు అవసరమైన నీటి సరఫరా కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంటలకు సమృద్ధిగా సమయానికి సాగు నీరు అందించేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నీటి పరిస్థితి, కాలువల ద్వారా నీటి సరఫరా, భూగర్భ జలాల స్థితిగతులు మొదలైన అంశాలను అధికారులు పరిగణలోకి తీసుకుంటూ పంటలు ఎండిపోకుండా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. రైతుల సాగునీటి అవసరాలను గుర్తించి తక్షణ ప్రత్యామ్నయ చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఎస్ఆర్ఎస్పి నుండి సరఫరా అయ్యే నీటి విడుదల వల్ల రేగొండ, చిట్యాల మండలాల రైతులకు మేలుజరుగుతుందని తెలిపారు.



వ్యవసాయ ఇరిగేషన్ శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి వ్యత్యాసం లేకుండా సాగు వాస్తవ నివేదికలు అందించేయాలని పేర్కొన్నారు. జిల్లాలో గత రబీ సీజన్లో 86 వేల ఎకరాలలో పంట సాగు జరిగిందని, ఈ రబీ సీజన్లో 82 వేల ఎకరాలలో సాగయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత సంవత్సరం నీరందక పంటలు ఎండిపోయిన ప్రాంతాలను, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను గుర్తించి ప్రత్యాన్మయ ఏర్పాట్లపై రైతులకు అవగాహన కల్పించాలని , అందుబాటులో వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. అక్రమ నీటి వినియోగాన్ని అరికట్టేందుకు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. యూరియా కొరత రాకుండా చూడాలియూరియా కొరత రాకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తూ స్టాకు వివరాలు పరిశీలించాలని ఆదేశించారు. వ్యాపారులు ఎరువులు నిల్వ వివరాలు నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తామని ఏదేని వ్యత్యాసం వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాకు 25 వేల టన్నుల యూరియా వచ్చిందని, అదనంగా 5 వేలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి జాప్యం లేకుండా యూరియా సరఫరా చేయాలని తెలిపారు. ఆధార్ నమోదుతో మాత్రమే యూరియా ఇవ్వాలని తెలిపారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టిస్తే పిడి యాక్టు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి విజయ్ భాస్కర్, ఇరిగేషన్ ఈఈలు బసవ ప్రసాద్, యాదగిరి, తిరుపతి రావు, ఇరిగేషన్ ఏఈలు, వ్యవసాయ శాఖ ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్‌ను కట్టుదిట్టంగా నిర్వహించాలి

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి


ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఈ నెల 27న జరగనున్న ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శుక్రవారం మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ శాసనమండలి, అలాగే వరంగల్





ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ నిర్వహణ ఏర్పాట్లపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈనేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏఎస్పీ పండారి చేతన్‌నితిన్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్‌కుమార్ ఈ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా పటిష్టమైన నిఘాపెట్టాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని జిల్లాల్లో పకడ్బందీగా అమలు చేయాలని, డబ్బు, మద్యం, ఇతర ఆభరణాల వంటి ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారం తో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని అధికారులకు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు మౌలిక వసతులను కల్పించాలని, పోలింగ్ కేంద్రాలకు సంబంధిత అధికారులు వెళ్లి ఏర్పాట్లపై తనిఖీలు చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, అక్కడ సీసీ కెమెరాలు (లేదా) నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ప్రతి పోలింగ్ బృందానికి పోలింగ్ సామగ్రి, పోస్టల్ బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బాక్స్ అందే విధంగా



చూడాలని, వీటి తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటు సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి రెండు గంటలకోసారి పోలింగ్ వివరాలను ప్రకటించాలని, పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తీసుకొని రావాలని, పోలీస్ భద్రతతో బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించాలని తెలిపారు.

### – పోలింగ్‌కు ఏర్పాట్లు సిద్ధం..: జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

జిల్లాలో 12 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ తెలిపారు. మొత్తం (1,002) మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని, అలాగే ఒక రూట్‌కు మూడు మండలాల చొప్పున నాలుగు రూట్‌లను ఏర్పాటు చేశామని, నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించామని, అదే విధంగా 17మంది పీఓలు, 18మంది ఏపీఓలు, 37మంది ఓపీఓలు, 18మంది మైక్రో అబ్జర్వర్‌లకు విధులు కేటాయించామన్నారు. వీరికి అవసరమైన శిక్షణ కూడా అందించామన్నారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, పోలింగ్ కేంద్రాల నుంచి పోలింగ్ పూర్తయిన తర్వాత పటిష్ట భద్రతతో నల్గొండకు తరలిస్తామన్నారు. పోలింగ్ రోజు ప్రతిరెండు గంటలకోసారి నివేదికను అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని అదనపు కలెక్టర్, ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:



జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి 5నుండి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. జిల్లాలో 20పరీక్ష కేంద్రాల్లో ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు జరుగుతాయని జిల్లాలో 9,302మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు తెలిపారు. పరీక్షలను నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్‌స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసి కఠిన మైన నిఘా పెట్టాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144సెక్షన్ అమలు చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, కనీస మౌలికవసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి తిరుపతిరావు, ఆర్డీవోలు కృష్ణవేణి, గణేష్, ఇంటర్మీడియెట్ అధికారి మదార్, డియంహెచ్‌వో మురళిధర్, ఆర్టీసీ అధికారి శ్రీనివాస, డిఈవో రవీందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీందర్, పోస్టల్ అధికారి ప్రభాకర్, ఎన్‌పిడిసిఎల్ అధికారులు, సిసెక్షన్ సూపరింటెండెంట్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలి

## -జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ

మహబూబాబాద్ టౌన్, ఫిబవరి21, ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా మార్చి నెల 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్రశర్మ అన్నారు. శుక్రవారం కోర్టు ఆవరణలో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వేల సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అన్ని కేసులు సాధారణ పద్ధతిలో పరిష్కరించడం సాధ్యం కాదని, జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకొని రాజీపడగలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటారు వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్‌బౌన్స్, ఎలక్ట్రిసిటి, చిట్‌ఫండ్స్, డిజాస్టర్ మెనేజ్‌మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరి, ట్రాఫిక్, ఈచలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబందిత కోర్టులో తెలిపి రాజీ కుదుర్చుకొని కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవించాలన్నారు. అనంతరం గత జాతీయ లోక్‌అదాలత్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన కోర్టుల సూపరింటెండెంట్‌లు, పోలీస్ కానిస్టేబుల్స్‌కు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అధనపు జూనియర్ సీవిల్ జడ్జి తిరుపతి, డిఎస్పి తిరుపతిరావు, తొర్రూరు డిఎస్పి కృష్ణకిషోర్, డిఏవోలు రజిని, బాలకిషన్, జిల్లాలోని అన్ని సర్కిళ్ల ఇన్‌స్పెక్టర్‌లు, కోర్టు కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి

బచ్చన్నపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :



మండలంలోని కొడ్వటూరు సిద్దేశ్వర స్వామిబ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి అని దేవాదాయ సహాయక కమిషనర్ భాస్కర్‌రావు సిద్దేశ్వర దేవస్థానం అధికారులకు సూచించారు. సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల24నుండి 27వ తేదీవరకు జరుగు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ సహాయక కమిషనర్ భాస్కర్‌రావు సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో పర్యావేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణధికారి చిందం వంశీ, ప్రధాన పూజారి ఓంనమశ్శివాయ, ఆలయ ధర్మకర్త నిమ్మ కరుణాకర్‌రెడ్డి, దేవస్థాన సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

# బంజారా భవనానికి కృషి చేస్తా

## - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

***జనగామ టౌన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :***

బంజారా భవనానికి భూమి ఇప్పించేందుకు నావంతు కృషిచేస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా సభాపతిగా డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథులు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ మాకు ఇప్పటివరకు ఏ ప్రభుత్వమైనా బంజారా భవనం నిర్మాణానికి



ఎవరు సహకరించటం లేదని, మా బంజారా ఓట్లతో గెలిచే ప్రతీనాయకులు మా గురించి ఆలోచన చేయడలేదని, ఇప్పటికైనా తమకు బంజారా భవనం తొందరలో నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యేలు వస్తున్నారు పోతున్నారు కానీ మా బంజారా బాధలు ఎవరు వినటం లేదని, వచ్చేసారి సేవాలాల్ జయంతి వచ్చేసరికి మాకు బంజారా భవనం కావాలని ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ నా వంతు సహకారంగా బంజారా భవనానికి ఎవరితోనైనా అధికారులతో చెప్పి బంజారా భవనానికి భూమి ఇప్పించడానికి నావంతు కృషి చేస్తానని, అలాగే జనగామ పట్టణంలో శ్రీశ్రీశ్రీ సద్గురుసేవాలాల్ మహారాజ్ విగ్రహానికి దాతగా ఇప్పిస్తానని సభా ముఖంగా తెలియచేశారు. ప్రతీతండాలో మంచినీటి సౌకర్యానికి కూడా నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బంజార బిడ్డలు ప్రతీఒక్కరు మంచి స్థాయికిఎదగాలని తెలిపారు. సమావేశంలో బంజారా కళాకారుడు ఎస్పి నాయక్, సోమల దాదా, రాష్ట్ర నాయకులు కూడా అజ్మీర స్వామినాయక్, సేవాలాల్ జయంతి స్పెషల్ ఆఫీసర్ రూపరాణి రెండోవార్డు మాజీ కౌన్సిలర్ అనితనాయక్, జిల్లా వైద్యులు బాలాజీ నాయక్, శంకర్ నాయక్, నాయకులు జిల్లా నాయకులు కొర్ర కాలురామ్‌నాయక్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ధర్మ బిక్షం నాయక్ జనగామ టౌన్ బానోతు రవినాయక్, మాజీ ఎంపీపీ గోవర్ధన్‌నాయక్, మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ నాయక్, మాజీ యుపిటిసి బిక్షపతి నాయక్, వెంకటేష్ నాయక్ సర్పంచులు జైరామ్ నాయక్, వినోద్ నాయక్, బిజెపి మండల నాయకులు రాజునాయక్, కోటి నాయక్, సేవాలాల్ సేన రమేష్ నాయక్ మండల నాయకులు ఠాకూర్ నాయక్ ప్రదీప్‌నాయక్, మహేందర్ నాయక్, జూమ్‌లాల్ నాయక్, కొర్ర శంకర్‌నాయక్, కిషన్ నాయక్ సిపిఎం నాయకులు హోలియా, విజేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

***తరిగొప్పుల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :***

మండలపరిధిలోని ఎంపియూఎస్ పోతారంలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. స్వయంపరిపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయురాలుగా విద్యార్థిని ప్రణయ, ఎంఈఓగా సిరివెన్నెల వ్యవహరించారు. రోజంతా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు బోధన అందించారు. ఉపాధ్యాయులుగా విద్యార్థులు తమ అనుభవాలను మధ్యాహ్నం జరిగిన సమావేశంలో వెల్లడిస్తు ఉపాధ్యాయులు బోధన అభ్యసన ఎంత కష్టతరమో తెలుసుకున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అనిత, క్రాంతి కుమారి, సిద్ద రెడ్డి, దివ్యవాణి, లక్ష్మణ్, మండల విద్యాశాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.



# చట్టసభల్లో అందరి గొంతుగా వినిపించే నాయకుడు సరోత్తంరెడ్డి

***బచ్చన్నపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :***

బిజెపి అభ్యర్థి పులి సరోత్తమ్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్, జనగామ అసెంబ్లీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రబారి తల్లోజు ఆచారి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ




ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డితో కలిసి మండలకేంద్రంలో ఉన్నటువంటి రామకృష్ణ హైస్కూల్ ఉపాధ్యాయులను కలిసి ఓటు అభ్యర్థించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డి ని గెలిపిస్తే మీకోసం పనిచేస్తాడని, అలాగే చట్టసభలలో మీకు జరుగుతున్న అన్యాయాన్ని చట్టసభలలో మీఅందరి గొంతుగా గొంతు వినిపిస్తాడన్నారు. అలాగే పది సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు ప్రజాపాలనని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయులను పట్టించుకోవడంలేదని ఉపాధ్యాయులు గమనించాలన్నారు. అలాగే ఈ ఎన్నికలు తెలంగాణలో బిజెపి పార్టీ బలపడడానికి ఉపయుక్తంగా మారుతాయన్నారు. నాయకులు కార్యకర్తలు ఆదిశగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ రాష్ట్రనాయకులు తల్లోజ్ ఆచారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయరామారావు, సీనియర్ నాయకులు రాజమోళి, బేజాడి బీరప్ప గారు బల్ల శ్రీనివాస్, బెజాటి సిద్ధులు, లేగా రామ్మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు సోమిరెడ్డి, పెండెం నగేష్ గారు దొంతల చంద్రమోళి, నాయకులు కార్యకర్తలు శ్రీనివాస్ గణేష్ సాయితేజ, గద్దెరాజు జూకంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద తయారీకేంద్రం సందర్శన

***పాలకుర్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :***

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ప్రసాదాల తయారీలో



పరిశుభ్రత, నాణ్యతను తప్పకుండా పాటించాలని జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం ఆయన మహాశివరాత్రి జాతర నేపథ్యంలో తయారవుతున్న ప్రసాదాలను పరిశీలించారు. తయారీతోపాటు తూకంలో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు, సూపర్డెంట్ వెంకటయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సరోత్తంకు మొదటిప్రాధాన్యత ఇవ్వాలి

***తరిగొప్పుల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :***

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో బీజేపీ బలపరిచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి, జిల్లా అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ మంత్రి గుండె విజయ రామారావు, రాజమోళిగౌడ్, జనగామ నియోజకవర్గ కన్వీనర్ శశిధర్‌రెడ్డి, జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్, బేజాడీ బీరప్ప, లేగా రామ్మోహన్ రెడ్డి, దేవర ఎల్లయ్య,మండల సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, బండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .

# పేదప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

***రఘునాథపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :***

మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ధోనికల నరేష్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకోసం ఆర్థికఇబ్బందులు



ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 1లక్ష రూపాయల ఎల్ఓసీని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల లాంటి స్వచ్ఛమైంది మాతృభాష

***రఘునాథపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :***

తల్లిపాల లాంటి స్వచ్ఛమైనది, మధురమైనది మాతృభాషాఅని రఘునాథపల్లి మండలపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని కోమల్ల మండల పరిషత్ పాఠశాలలో ఘనంగా తెలుగుభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21ను అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. బహుభాషాతనాన్ని, భాషసాంస్కృతిక భిన్నత్వాన్ని గుర్తించేందుకు, అవగాహన పొందేందుకు ఈరోజును జరుపుకుంటారన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999నవంబరు 17న యునెస్కో ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతియేటా మాతృభాషా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. ఏ భాషలో ప్రావీణ్యం సంపాదించిన ఆలోచించేది మాత్రం మాతృభాషలో కన్నతల్లిని మాతృభాషను ఎప్పటికీ మర్చిపోకూడదు అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి సంతోష్‌రెడ్డి, పుష్ప, సురేష్ దేవేందర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



